## ఉపాధి హామీతో సాగునీటి పనులకు ప్రాధాన్యత

### కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

**విశాలాంధ్ర-గరుగుబిల్లి/ పార్వతీపురం:** జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా రైతులకు బహుళ ప్రయోజనాలైన పనులకు ప్రాదాన్యత నిస్తున్నట్లు కలెక్టర్ ఎ శ్యామ్ ప్రసాద్ పేర్కొన్నారు. గరుగుబిల్లి మండలం కొంకిడి వరంలో జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా చెరువు ఫీడర్ నిర్మాణ పనులకు శుక్రవారం కలెక్టర్ శంకుస్థాపన చేశారు. ఉపాధి హామీ పథకం కూలీలతో ముఖా ముఖి ముచ్చటించారు. గత నెల వరకు ప్రభుత్వం ఉపాధి హామీ పనులు కూలీకు వేతనాలను మంజూరు చేసినందున వేతనదారులకు అందినది లేనిది ఆరా తీశారు. వేసవి ఎండల తీవ్రత దృష్ట్యా ఉదయం పూట త్వరగా పనులు మొదలు కావాలని సూచించారు. ఉపాధి హామీ పథకం వేతనంతో జీవన ప్రమాణాలు మెరుగు పరుచుకోవాలని కోరారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద జిల్లాలో చెరువు నుంచి చెరువుకి కలుపుతూ చేపట్టే పనులు 120 మంజూరు చేసినట్లు తెలిపారు. మండలంలో 11 పనులు మంజూరైనట్లు వివరించారు. గ్రామంలో గల బోనివాని చెరువు లోకి వచ్చే ఫీడర్ ఛానల్ గండి కొట్టిన చోట జాతీయ ఉపాధి పనుల కింద రూ. 8 లక్షల వ్యయంతో నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. రైతులకు బహుళ ప్రయోజనం చేకూర్చే ఫారం పాండ్స్ (నీటి కుంటలు), సాగునీటి కాలువలు, చెరువులను కలిపే కాలువ పనుల నిర్మాణాలు చేపడుతున్నట్లు చెప్పారు.కార్యక్రమంలో సర్పంచ్ అల్లు అప్పల నాయుడు, జిల్లా ఉపాధి హామీ పథకం పథక సంచాలకులు కె.రామచంద్ర రావు, జలవనరుల శాఖ ఇంజనీరింగ్ అధికారులు ఆర్.అప్పల నాయుడు, ఉదయ్ భాస్కర్, ఎంపీడీఓ జి.పైడితల్లి, ఈఓపి ఆర్‌డి సీహెచ్. కూర్మినాయుడు పాల్గొన్నారు.

## ఎంఈఓ1 ల బదిలీలను చేపట్టాలి

### ఎంఈఓ1 అసోసియేషన్ ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు సామల

**విశాలాంధ్ర-పార్వతీపురం:** రాష్ట్రవ్యాప్తంగా బదిలీలకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న ఎంఈఓ-1లకు బదిలీలు చేపట్టాలని ఎంఈఓ1 అసోసియేషన్ ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం విజ్ఞప్తి చేశారు. ఈమేరకు విద్యాశాఖమంత్రి నారా లోకేష్ కు శుక్రవారంలేఖ ద్వారా ప్రాతినిధ్యం చేసినట్లు ఆయన తెలిపారు. స్థానిక జిల్లా విద్యాశాఖ కార్యాలయం వద్ద ఆయన విశాలాంధ్రతో మాట్లాడారు. ఎంఈఓ1లుగా పనిచేస్తున్న వారిలో చాలామంది 2017 నుండి ఒకే ప్రదేశంలో 8 సంవత్సరాలు పైబడి పనిచే స్తున్నప్పటికీ ఇంతవరకు బదిలీలు నిర్వహించకపోవడం వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఉద్యోగుల సాధారణ బదిలీలపై నిషేధం ఎత్తివేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు ఇచ్చినం దున ఇదే సమయంలో ఎంఈఓ1 లకు బదిలీలు సరైనదని అన్నారు. ఒకవేళ ఉపాధ్యాయ బదిలీల ప్రక్రియ ప్రారంభమవుతున్న దృష్ట్యా ఇబ్బంది అవు తుందని భావిస్తే, ఎంఈఓల బదిలీలు నిర్వహించి టీచర్ల బదిలీలు పూర్తయిన తర్వాత ఎంఈవో లు నూతన ప్రదేశాల్లో చేరే విధంగా ఉత్తర్వులు ఇచ్చినట్లయితే ఇబ్బంది ఉండదని తమ లేఖలో విద్యాశాఖామంత్రికి ప్రాతినిధ్యం చేసామన్నారు. తమ అసోసియేషన్ విజ్ఞప్తిపై విద్యాశాఖ మంత్రి సానుకూలంగా స్పందించి బదిలీలకు చర్యలు తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నట్లు సామల సింహాచలం, ప్రధాన కార్యదర్శి రవి నాయక్ బుక్కా లు తెలిపారు.

## భారత సైనికుల త్యాగాలకు వందనం

### ఎమ్మెల్యే విజయచంద్ర

**విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్:** దేశం కోసం పోరాడుతున్న భారత సైనికుల త్యాగాలకు మనమందరం వందనం తెలియజేస్తూ అండగా నిలవాలని ఎమ్మెల్యే విజయచంద్ర పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలో సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమన భారతదేశం కోసం అనునిత్యం శ్రమిస్తూ ప్రత్యర్థులను మట్టి కరిపిస్తూ తమ ప్రాణాలను సైతం అర్పిస్తున్న భారత సైనికుల సేవలు అభినందనీయమన్నారు. భారత్ పై దాడి చేసిన పాకిస్తాన్ ను ఆపరేషన్ సింధూర్ ద్వారా ఎదురుదాడి చేసి విజయవంతం అయిన సందర్భంగా ఈ ప్రజా ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. మన భారత ప్రభుత్వం మన జవాన్లకు అత్యాధునికరణ మిస్సయిల్స్ ను అందించడం ఆనందంగా ఉందని, ఈ కారణం వల్లే ఆపరేషన్ సింధూర్ విజయవంతం చేయడం జరిగిందని, ఇది చాలా ఆనందించదగ్గ విషయం అన్నారు. ఇండియాతో పెట్టుకుంటే నామరూపాలు లేకుండా చేస్తామని మన సైనికులు పాకిస్థాన్ కు ఆపరేషన్ సింధూర్ ద్వారా రుజువు చేశారన్నారు. ఆపరేషన్ సింధూర్ కి ప్రధాన నాయకత్వం వహించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సంఘీభావ ర్యాలీలో స్థానిక శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతల చలపతిరావు ఆధ్వర్యంలో ఆ కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థులు ర్యాలీలో పాల్గొని మానవహారం నిర్వహించి సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపు రెడ్డి శ్రీనివాసరావు, మున్సిపల్ ఉద్యోగులు, వైద్యులు, వ్యాపారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సభ్యులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, యువతీ యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

## తోణాం పీహెచ్‌సీని ప్రారంభించిన మంత్రి సంధ్యారాణి

**విశాలాంధ్ర-సాలూరు:** సాలూరు మండలం తోణాం గ్రామంలో రూ.1.82 కోట్లతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను (పి.హెచ్.సి) రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు సత్వర వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం కొత్త ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేస్తుందన్నారు. తోణాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా చుట్టు ప్రక్కల గ్రామస్తులకు ప్రాథమిక వైద్య సదుపాయాలు, బాలింతల సంరక్షణ, టీకాలు, సాధారణ వైద్య పరీక్షలు వంటి సేవలు అందుబాటులో ఉంటాయని వివరించారు కీలకమైన ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి మద్దతుగా నిలిచిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు మంత్రి ధన్యవాదాలు తెలిపారు. అదనంగా రూ.50 లక్షలతో భవనాన్ని నిర్మిస్తామని దానిని పుట్టిన బిడ్డల వెయిటింగ్ హాలుగా వినియోగించడం జరుగుతుందని చెప్పారు. అధునాతన పరికరాలను పీహెచ్సీలో ఏర్పాటు చేశామని మంత్రి తెలిపారు. ప్రజలు దీన్ని వినియోగించుకోవాలని కోరారు. వేసవి, అదేవిధంగా రానున్న వర్షాకాలం దృష్ట్యా ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తద్వారా దోమలు నియంత్రణ జరుగుతుందన్నారు. ప్రజలు నిలువ ఉన్న ఆహార పదార్థాలను తినరాదని సూచించారు. ముఖ్యంగా నిలువ ఉన్న మాంసాహారాన్ని పూర్తిగా మానివేయాలని ఆమె అన్నారు. మన్యం జిల్లా సాధారణ ప్రసవాలలో అగ్రస్థానంలో ఉందని ఇదే పరిస్థితిని వైద్యులు కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఆశా వర్కర్లు గ్రామాల్లో మంచి వైద్య సేవలు అందుటకు, ఆరోగ్య విద్యను అందించుటకు ముందుండాలని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా మంత్రి అంబులెన్స్ ను ప్రారంభించారు. ఆరోగ్య పరిస్థితి పట్ల అవగాహన పోస్టర్ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఆముదాల పరమేష్, నాయకులు డొంక అన్నపూర్ణ,రజిని,వెంకటేష్,ఎంపిడిఓ గొల్లపల్లి పార్వతి మరియు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, ఇతర అధికార అనధికారులు పాల్గొన్నారు..

## మాజీ సర్పంచ్ మృతి...



**విశాలాంధ్ర-పాలకొండ :** పాలకొండ మండలం చింతాడ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మెరుగుల చంద్రి నాయుడు శుక్రవారం మృతి చెందాడు మెదడుకు సంబంధించిన వ్యాధితో బాధపడుతూ మృతి చెందారు ఈయన 2014-19 మధ్య కాలంలో టిడిపి తరపున గ్రామ సర్పంచ్ గా పని చేశారు. ఈయన మృతి పట్ల ఆ గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

## విద్యార్థులు దృఢ సంకల్పంతో చదవండి

### ఐటీడీఏ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి

**విశాలాంధ్ర-సీతంపేట:** పదవ తరగతి పరీక్షల్లో ఫెయిల్ అయినంత మాత్రాన నిరుత్సాహ పడవలసిన అవసరం లేదని మరలా పరీక్ష రాసి పాస్ అవ్వాలని విద్యార్థులు దృఢ సంకల్పంతో చదవా లని ఐటిడిఏ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన పదో తరగతి పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులకు సీతంపేట బాలుర, బాలికల పాఠశాలలో ఇస్తున్న శిక్షణను పరిశీలించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ పదో తరగతి సప్లమెంటరీ పరీక్షలను బాగా చదివి ఉత్తీర్ణులు కావాలని అన్నారు. విద్యార్థులకు సందేహాలు ఉన్న పాఠ్యాంశాలను మరలా వారికి అర్థమయ్యేలా బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం చంద్రరావు, వసంత లక్ష్మి, ఇతర ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేటి స్వచ్ఛ ఆంధ్రను విజయవంతం చేయాలి

### కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

**విశాలాంధ్ర-పార్వతీపురం:** నేడు( నిర్వహించే స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ జిల్లా అధికారులను ఆదేశించారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంపై కలెక్టర్ శుక్రవారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం జరగాలని అన్నారు. బీట్ ది హీట్ శీర్షికన ఈనెల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆయన చెప్పారు. ప్రతికార్యాలయంలోనూ కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొని పరిశుభ్ర వాతావరణ నెలకొనే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. మండల ప్రత్యేక అధికారులు, మండల అధికారులు మండల స్థాయిలో వివిధ కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. అవగాహన కల్పించడంతో కూడిన కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టుటకు కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలని కలెక్టర్ చెప్పారు. వేసవి ఉష్ణోగ్రతల నుంచి రక్షణ పొందేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. ఒకసారి వినియోగించే ప్లాస్టిక్ వినియోగానికి దూరంగాఉండటం, చలివేంద్రాలను ఏర్పాటుచేయడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారులు, జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమణలో ఉన్న అటవీభూమి స్వాధీనం

**విశాలాంధ్ర -పార్వతీపురం రూరల్:** మండలంలోని సంఘం వలస పంచాయితీ సీతంపేట గ్రామంలో సుమారు 38 ఎకరాల అటవీ భూములను రెవిన్యూ పోలీసు సహకారంతో ఆ శాఖ స్వాధీనం చేసుకుంది. అనేక ఏళ్ల నుంచి ఈ భూమిను కొందరు గిరిజనులు ఆక్రమించుకొని సాగు చేస్తూ వచ్చారు ఎప్పటినుంచో సంబంధిత అటవీశాఖ అధికారులు గిరిజనులకు నచ్చ చెబుతున్న కొందరు మొండి చేయడంతో శుక్రవారం పోలీసుల సహకారంతో నలుగురు వద్ద ఆక్రమణలో ఉన్న అటవీ భూమిను స్వాధీనం చేసుకొని కంచెలను తొలగించారు. రేంజర్ రామ్ నరేష్ ఆధ్వర్యంలో రూరల్ ఎస్సై సంతోషి రెవెన్యూ అధికారులు సంయుక్తంగా కలిసి గిరిజనుల అక్రమంలో ఉన్న అటవీ భూమిను సర్వే చేసి స్వాధీనపరుచుకున్నారు. వాస్తవానికి గిరిజనుల చేతుల్లో ఉన్న ఈ భూమి అటవీశాఖ ది కావడంతో గతంలో అనేక మార్లు గిరిజనులతో చర్చలు జరిపి వారిని నచ్చ చెప్పారు. కొందరు గిరిజనులు స్వచ్ఛందంగా భూమిని అధికారులకు అప్పగించినప్పటికీ మరికొందరు మాత్రం మొండి చేయడంతో చివరి ప్రయత్నం గా పోలీసులు సహకారంతో గిరిజన ఆక్రమంలో ఉన్న భూమిని స్వాధీనం చేసుకున్నట్లు రేంజర్ రామ్ నరేష్ తెలిపారు. మొత్తం 14.79 హెక్టార్ల విస్తీర్ణంలో సీతంపేట పరిసర ప్రాంతాల్లో అటవీశాఖ భూములు ఉన్నాయని ఈ సందర్భంగా ఆయన వివరించారు.

## పిడుగు పడి గిరిజన యువకుడు మృతి

**విశాలాంధ్ర- సీతంపేట:** మండలం దేవనాపురం పంచాయతీ, బూర్జి గూడ గ్రామానికి చెందిన సవర చంద్రరావు 28 తండ్రి జమ్మయ్య శుక్రవారం మధ్యాహ్నం పిడుగు పడి గిరిజన యువకుడు పొలాలలో మృతి చెందారని సీతంపేట సబ్ ఇన్స్పెక్టర్ అమ్మన రావు తెలిపారు. చంద్రరావు పై పిడుగు పడి మృతి చెందడంతో గిరిజన గ్రామంలో బంధువులు, కుటుంబ సభ్యుల్లో విషాదఛాయలు అలుముకున్నాయి.

## మంచినీటి సమస్య లేకుండా ముందస్తు చర్యలు

**విశాలాంధ్ర-కొమరాడ:** ప్రతి గిరిజన గ్రామాలకు మంచినీటి సౌకర్యం ఏర్పాటు మండలంలో మాలమూల గిరిజన గ్రామాల కైనా గిరిజన పంచాయతీలకు మంచినీటి సమస్య లేకుండా ముందస్తు చర్యలు చేపడతామని గ్రామీణ నీటి విభాగం శాఖ అధికారి జి గౌరీ శంకర్రావు శుక్రవారం పలు గిరిజన గ్రామాల్లో మంచినీటి ట్యాంకులు పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన గ్రామాల్లో వీటి సమస్య లేకుండా ముందస్తు ప్రణాళిక ఏర్పాటు చేయడం జరుగుతుందని అందులో భాగంగా శుక్రవార జాకుర వలకబడి ఉలేశు గుడ్డం పలుగిరిజన గ్రామాల్లో మంచినీటి పైపులలో ఆయన పరిసరించారు ఎక్కడైనా మంచినీటి సమస్య ఉంటే వెంటనే స్థానిక సర్పంచ్ గ్రామాల్లో ప్రజలు ఎవరైనా మంచినీటి సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని ఆయన తెలిపారు.

## సరిపడినంత నాణ్యమైన నీటి సరఫరాయే

### జల్ జీవన్ మిషన్ లక్ష్యం : కలెక్టర్ దినేష్‌కుమార్

**విశాలాంధ్ర బ్యూరో-పాడేరు:** జిల్లాలో ఇంటి ఇంటికి కొళాయి (హర్ఘర్ జల్) పథకం కింద కుటుంబానికి సరిపడా 55 ఎల్ పి సి డి నాన్యవంతమైన నీటిని సరఫరా చేయడమే జల్ జీవన్ మిషన్ లక్ష్యంగా పని చేయాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా వాటర్ అండ్ శానిటేషన్ మిషన్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో శత శాతం ఇంటింటి కొలాయిలు ఏర్పాటు చేయాలని, 4970 గ్రామాలకు గాను, 1340 గ్రామాలలో శతశాతం సాధించడం జరిగినందున వెంటనే ఆయా గ్రామాలను హర్ ఘర్ జల్ గ్రామాలుగా ప్రకటించాలని సూచించారు. జిల్లాలో ఉన్న 2.40 లక్షల గృహాలకు గాను 1.22 లక్షల గృహాలకు పథకం అందించడం జరిగిందని, మిగిలిన 1.18 లక్షల గృహాలకు పథకం అందించడానికి పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. పనులు నిర్ణీత కాలంలో పూర్తీ చేయని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టు లో చేర్చాలన్నారు. ఇప్పటికే డిక్లేర్ చేసిన గ్రామాల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకుని లోపాలుంటే సరి చేయాలని సూచించారు. అదేవిధంగా మలమూత్ర రహిత గ్రామాలుగా తీర్చిదిద్ది వాటిని కూడా మలమూత్ర రహిత గ్రామాలుగా ప్రకటించాలన్నారు. అందుకు అవరసమైన తీర్మానాలను గ్రామ సభల ద్వారా ప్రకటించాలన్నారు. జల్జీవన్ మిషన్ కింద సుమారు రూ. 626 కోట్లు మంజూరు కాగా రూ.144 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని, ప్రతి ఇంజినీరింగ్ అధికారికి టార్గెట్ నిర్ణయించి పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. వ్యక్తిగత మరుగుదొడ్ల విషయంలో పెదబయలు, ము0చింగి పుట్టు మండలాలలో వెనుకబడి ఉన్నందున ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. అంగన్ వాడీ కేంద్రాలలో ఇంకా సుమారు 17 శాతం కేంద్రాలకు రనింగ్ వాటర్ టాయిలెట్ల నిర్మాణాలు పెండింగ్ లో ఉనందున వాటిని వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. మండల అభివృద్ధి అధికారులు వారి వారి ఫరిధిలో గల గ్రామ నీరు మరియు పారిశుధ్య కమిటీలను చైతన్య పరచాలన్నారు. పనులను ఎప్పటికప్పుడు పరిశీలించి జలజీవన్ మిషన్ పనులలో లోటుపాట్లను సరిచేయించ వలసిందిగా కోరారు.

## పిడుగుపాటుకు 9 పశువులు మృతి

**విశాలాంధ్ర-హుకుంపేట:** మండలానికి సమీపాన గల జి కె మండ పంచాయతీ గడ్డిమర్రి గ్రామం రహదారి లో శుక్రవారం మధ్యా హ్నం ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలకు పిడుగు పడి 9 పశువులు మృతి చెందాయి. దీనికి సంబంధించిన వివరాలు ప్రకారం జీకేమండ పంచాయతీ కేంద్రం లో గల చీడీపుట్టు గ్రామానికి చెందిన పశువుల కాపరులు తమ పశువు లకు గడ్డిమరి గ్రామ సమీపాన గల పొలాల లో పశువులను మేపుతు న్న సమయంలో ఉరుములు మెరు పులతో కూడిన భారీ వర్షం పడింది. అయితే భారీ వర్షాలకు పొలానికి సమీపానగల మామిడి చెట్టు కింద పశువులన్నీ చేరాయి అయితే ఇంతలో మెరుపులతో కూడిన పిడుగు పడటంతో 9పశువులు అక్కడికక్కడే మృతి చెందాయి. చీడీపుట్టు గ్రామానికి చెందిన కటేసి సూరిబాబుకు చెందిన రెండు ఎద్దు లు రెండు ఆవులు మృతిచెందగా, అదే గ్రామానికి చెందిన రేగం బోడ య్యకు చెందిన ఒక ఎద్దు ఒక ఆవు మృతి చెందింది.కొర్ర ఖర్జూరం కు చెందిన ఒక ఆవు ఒక దుక్కి ఎద్దు మృతి చెందింగా, రేగం బసవేశ్వర రావు మూర్తి కు చెందిన ఒక ఎద్దు మృతి చెందింది. వర్షం పడే సమ యంలో పశువుల చెట్టు కింద చేర గా పశువుల కాపరులు మాత్రం ఇంటికి పరుగులు తీశారు . అదే చెట్టు కింద పశువులు కాపర్లు కూడా ఉండినట్లయితే మరింత ప్రమాదం చెంది ఉండేది. ఈ సంఘటనలో మృతి చెందిన పశు వులుఖరీదు సుమారు రెండు లక్షల రూపాయల వరకు ఉంటుం ది.ఆర్థిక బాధలతో కొట్టు మిట్టాడు తున్న గిరిజన రైతులకు ఈ సంఘ టన తో మరింత ఆర్థికంగా ఇబ్బంది పడతామని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రభుత్వం వారు మాపై కరుణించి మమ్మల్ని ఆదుకోవాలని గిరిజన రైతుల కోరుతున్నారు. జరిగిన సంఘటన స్థానికులు మండల పశుసంవర్ధక శాఖ వైద్యాధికారి కూడా చరణ్ కి సమాచారం అందించగా హుటాహుటిన స్థలానికి చేరుకుని జరిగిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితులకు నేషనల్ డిజాస్టర్ రిలీఫ్ ఫండ్ స్కీం లో వర్తించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వర్తన ఈశ్వరమ్మ, వెటర్నరీ అసిస్టెంట్ గద్దంగి పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు అరకొరగానే వేతనాల చెల్లింపులు

**విశాలాంధ్ర- కొయ్యూరు:** ఆరు గాలం శ్రమ బాకీలకు జమా .. అన్న చందంగా ఉంది. ఉపాధి కూలీల పరిస్థితి అంటూ వేలాది ఉపాధి కూలీలు ప్రభుత్వం పై మండిపడుతున్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ కూటమి ప్రభుత్వం హయాంలో నెలల తరబడి కూలీ డబ్బుకు చెల్లించక పోతే ఏం.. తిని కుటుంబం అంతా ఏలా బతకాలని..ప్రశ్నిస్తున్నారు. జనవరి నుంచి పనులు చేస్తున్న తమకు లెట్ అయినా బకాయిలన్నీ ఒకేసారి వస్తాయనే ధీమా తో ఉన్న రోజు వారీ కూలీలకు అరకొరగానే బకాయిలు చెల్లించటంతో (50 శాతం రెండు నెలలకే) విడుదల కావటంతో వీరంతా ప్రభుత్వం పై విరుచుకుపడుతున్నారు. గత జనవరి 15 నుంచి మే 15 వరకు పనులు చేయగా ఇప్పటివరకు 50శాతం మేరకే పేమెంట్ చెల్లించటం పట్ల ఇంకెంత కాలం చూడాలో అంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అప్పులు చేసి జీవనం సాగిస్తున్న తమకు ఉపాధి కూలీ పేమెంట్ అంతా ఒకసారే వస్తుందని తమ బాకీలన్ని చెల్లించవచ్చనే ఆశతోఎదురు చూసిన వేలాది ఉపాధి కూలీలంతా కేవలం రెండు నెలలే నిధులు విడుదల కావటంతో అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గతంలో రోజు వారీ పనులకు వెళ్ళే కూలీలు సైతం ఈ ఏడాది రోజు వారి 300రూపాయిలు పైబడి వస్తాయని ఆశించిన వారు ఈ జాతీయ ఉపాధి పనులకు దారి మార్చి వెళ్ళిన వారే ఎక్కువ మంది ఉన్న పరిస్థితి. పేమెంట్ 50శాతం మేరకే చేస్తుంటంతో ఎక్కువ మంది రోజు వారి కూలీలు మండిపడుతున్నారు.

## ప్రధాన సెంటర్ లో ప్లాస్టిక్ వ్యర్థాలు,

## పేరుకుపోయిన చెత్తచెదారం

### పట్టించుకోని పంచాయితీ అధికారులు

### సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింహాచలం

**విశాలాంధ్ర-దుంబ్రిగుడ:** మండల కేంద్రం దుంబ్రిగుడ అరకు పాడేరు ప్రధాన సెంటర్ రహదారి కి ప్రక్కన ప్లాస్టిక్ వ్యర్థాలు, డంపింగ్ యాడ్ ల తలపిస్తూ చెత్తాచెదారాలు పేరుకుపోయి ఉన్నాయని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కె.సింహాచలం అన్నారు. శుక్రవారం ప్రధాన సెంటర్ వద్ద పేరుకుపోయిన చెత్త చెదారాన్ని చూశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని మండల అధికారులు ఉన్నప్పటికీ కూడా మండల కేంద్ర ప్రధాన సెంటర్లోనే డంపింగ్ యాడ్లతలపిస్తూ చెత్తాచెదారం పేరుకుపోయి ఉన్నాయన్నారు. నిత్యం మండల అధికారులు ఇదే ప్రధమ సెంటర్లో వస్తూపోతూ ఉంటారని ఈ విషయంపై పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. చెత్తచెదారం చుట్టూ నివాసగృహాలు ఉన్నాయని, దాంతోపాటు కిరాణా దుకాణాలు కూడా ఉన్నాయన్నారు, దీంతో సెంటర్ వద్దకు వచ్చే అనేకమంది గిరిజనులకు ఈ చెత్త చెదారం వల్ల దోమలు వృద్ధి చెంది మలేరియా, టైఫాయిడ్ వంటి రోగాల బారిన పడే అవకాశం ఉందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ విషయంపై పంచాయతీ అధికారులు పట్టించుకోకపోవడం సరికాదు అన్నారు. ప్రస్తుతం వేసవికాలం తో చెత్తాచెదారం వల్ల పలు రోగాల బరిన పడే అవకాశం ఉందన్నారు. తక్షణమే డంపింగ్ యార్డ్ ల తలపిస్తున్న ఈ చెత్త చెదారాలను పంచాయతీ అధికారులు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## వర్షానికి నేలమట్టమైన నివాస గృహాలు

### ఆందోళన చెందుతున్న బాధిత గిరిజనులు

**విశాలాంధ్ర-దుంబ్రిగుడ :** మండలంలోని కొర్ర పంచాయితీ గొందివలస గ్రామంలో శుక్రవారం ఎడతెరిపి లేకుండా ఏకధాటిక కురిసిన వర్షానికి తామర్ల. చిన్న పొట్టన్న, గెమ్మెలి. వెంకట్రావు అనే గిరిజనుల రెండు నివాస గృహాలు ఏకధాటిక కురిసిన గాలివానకు నీలమట్టమవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని బాధిత గిరిజనులు వాపోయారు. గాలివాన వర్షం కారణంగా హఠాత్తుగా గృహాలు నేలమట్టడం కావడం వలన వారి వారి వస్తువులతో పాటు వినియోగించే ఆహార పదార్థాలైన ధాన్యం, తదితర వంటి ఆహార దినుసులు, వినియోగించే సామ గ్రిలు పోవడంతో ఇబ్బందులు పడుతున్నామని బాధిత గిరిజనులు అంటున్నారు. ఈ విషయంపై మండల అధికారులు స్పందించి నష్టపరిహారం అందించి ఆదుకోవాలని బాధితులు అధికారులకు కోరుతున్నారు.

## సీలేరులో జాతీయ డెంగ్యూ వ్యాధి నివారణ దినోత్సవం

**విశాలాంధ్ర-సీలేరు:** జాతీయ డెంగ్యూ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా సీలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు డాక్టర్ ఖాదర్ మస్తాన్ వలి, కె.సౌమ్య, హెల్త్ సూపర్ వైజర్ యన్.త్రినాథ్, ఏఎన్ ఎంలు ఎం.అరుణ కుమారి, కె.వి.యన్.కుమారి, ఆశా కార్యకర్తలు, సిహెచ్ లు కలసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ఇంటి చుట్టూ ప్రక్కల ఇంటి లోపల దోమలు ఉత్పత్తి చేసే నీటి నిల్వల లో దోమ లార్వా ఉన్నదేమో జాగ్రత్త గా పరిశీలించాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డే డ్రై డే కార్యక్రమంలో నీటి నిల్వలను శుభ్రపరచాలన్నారు. నీటి నిల్వ పై మూతలు పెట్టాలన్నారు. ఈ మూడు పద్ధతులు పాటించడం ద్వారా డెంగ్యూ వ్యాది రాకుండా ఉంటుందన్నారు.

## పెదవలస సంతలో ఎయిడ్స్ వ్యాధిపై కళాజాతర ప్రదర్శన

**విశాలాంధ్ర-జీకే వీధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వారి ఆధ్వర్యంలో వారి ఆధ్వర్యంలో నాగసాయి కళాబృందం వారిచే పెదవలస వారపు సంతలో ఎయిడ్స్ వ్యాధిపై కళాజాత కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కళాజాతలో ఎయిడ్స్ వ్యాధి లక్షణాలు అవి రాకుండా తీసుకొని జాగ్రత్తగా గురించి కళాజాత ద్వారా ప్రజలందరికీ అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం గూడెం కొత్త వీధి మండల వైస్ ఎంపీపీ సప్పగడ్డ ఆనందరావు ,వైద్యాధికారులు డాక్టర్ కోమలి, డాక్టర్ పృధ్విష ,హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాస్ ,రోజి గోల్డ్ హెచ్ వి ,ఏఎన్ఎంలు మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి రూ.6 లక్షలు ఆర్థిక సహాయం

**విశాలాంధ్ర బ్యూరో-పాడేరు:** గంజాయి కేసులో చిత్తూరు జిల్లా జైలులో రిమాండు ఖైదీగా ఉంటూ మృతి చెందిన సరమండ ప్రదీప్ కుమార్ (26) కుటుంబానికి కలెక్టర్ ఎ. ఎస్ . దినేష్ కుమార్ రూ.6 లక్షల ఆర్థిక సహాయాన్ని శుక్రవారం ఐటిడి ఏ సమావేశ మందిరంలో అందజేసారు. జి.మాడుగుల మండలం గడుతూరు పంచాయతీ రాళ్లపుట్టు గ్రామానికి చెందిన సరమండ రాధాకృష్ణ కుమారుడు ప్రవీణ్ కుమార్ గంజాయి కేసులో పట్టు బడటంతో చిత్తూరు జిల్లా జైలులో రిమాండు ఖైదీగా ఉంటూ మృతి చెందడం జరిగింది. జాతీయ మానవ హక్కుల సంఘం సిఫారసు మేరకు బాధిత కుటుంబానికి రూ. 5 లక్షలు ఆర్థిక సహాయాన్నిజిల్లా కలెక్టర్ అందజేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయాన్ని సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని కుటుంబ సభ్యులకు సూచించారు. ఏజెన్సీలో ఎవరూ గంజాయి జోలికి పోవద్దని చెప్పారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ, డి ఆర్ ఓ కె. పద్మలత, తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు 5 మూగజీవాలు మృత్యువాత

**విశాలాంధ్ర -వై.రామవరం:** అల్లూరి జిల్లా వై.రామవరం మండలం కె.ఎర్రగొండ పంచాయితీ రేగడి పాలెం గురువారం సాయంత్రం కురిసిన వర్షానికి పిడుగుపడి 5 పశువులు మృత్యువాత కు గురయ్యాయి.వర్షం కురవడం తో మామిడి చెట్టు కింద కు చేరిన 4 ఎద్లు, ఒక ఆవు ఈ ప్రమాదానికి గురైనట్లు కె.ఎర్రగొండ సర్పంచ్ వెదుళ్ళ సత్యనారాయణ తెలిపారు. వీటిలో రేగడిపాలెం కు చెందిన వెదుళ్ళ చంద్రారెడ్డి వి 2, వెదుళ్ళ బుల్లబ్బాయి రెడ్డి 1, వెదుళ్ళ లచ్చి రెడ్డి 1, రాకోట వెంకటరెడ్డి కి సంబంధించి 1 ఉన్నట్లు సర్పంచ్ తెలిపారు. వీటినష్టం సుమారు మూడు లక్షల రూపాయలు వరకు ఉంటుందన్నారు. బాధితులకు అధికారులు స్పందించి నష్ట పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.


స్థాపితం:1952
విశాలాంధ్ర
తెలుగు జాతీయ దినపత్రిక
విలేకరులు కావలెను
విశాలాంధ్ర దినపత్రికకు
అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఈ కింది తెలపబడిన మండలాలకు విలేకరులు కావలెను. విశాలాంధ్రలో జర్నలిస్టుగా పనిచేయాలన్న ఆసక్తి గల వారికి అవకాశం కల్పించబడును.
కావాల్సిన ప్రాంతం :
మారేడుమిల్లి
సంప్రదించవలసిన నెం :
డి.యర్రయ్యరెడ్డి, జిల్లా బ్యూరో చీఫ్
7989138129

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన జేఈ

**విశాలాంధ్ర-వి.ఆర్.పురం:** అల్లూరి సీతారామరాజు జిల్లా మండల కేంద్రంలోని పెద్దమట్టపల్లి పంచాయితీలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పనులను శుక్రవారం జెఈ కే.నాగేశ్వరరావు పరిశీలించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనుల గురించి ప్రతి ఒక్క శ్రామికులకు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఒక క్యూబిక్ మీటర్ కు రోజు పని వేతనం 290నుండి 307 రూపాయల వరకు గరిష్టంగా ఇవ్వడం జరుగుతుందని , ప్రతి ఒక్క శ్రామికుడు ఇచ్చిన కొలతలు ప్రకారం పని చేసినట్లయితే 290 నుండి 307 రూపాయలు పొందుతారని అన్నారు, 18 సంవత్సరాల వయసు నిండి ఉపాధి పని చేస్తానన్నవారికి వెంటనే సభ్యుల పేర్లు నమోద చేయడం జరుగుతుందని పెళ్లి అయినవారు కొత్త జాబ్ కార్డు కావాలి అంటే వెంటనే ఫీల్డ్ అసిస్టెంట్ ని సంప్రదించవలసిందిగా ఆయన తెలియజేశారు. ఉపాధి పని చేసే ప్రతి శ్రామికుడు ప్రధానమంత్రి జీవన జ్యోతి యోజన బీమా పథకమును , ప్రధానమంత్రి సురక్ష జీవన యోజన పథకాలను అందరూ మీ ఆధార్ కార్డు జిరాక్స్ ఎకౌంటు జిరాక్స్ వారి ఫీల్డ్ అసిస్టెంట్లకు ఇచ్చి నమోదు చేయిం చుకున్నట్లయితే ప్రభుత్వం నుండి వచ్చే ఇన్సూరెన్సును పొందుతారని ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత ఏర్పాటు చేసుకున్నట్లయితే మీరు వాడిన మురికి నీరు ఇంకుడు గుంతలోకి వెళ్లడం వలన అనారోగ్యానికి గురికాకుండా ఉంటారాని కంపోజ్ పెట్టే దీనినే చెత్త గుంత అంటారు ఇంట్లో వచ్చిన చెత్తను ఒక గుంత ఏర్పాటు చేసి అందులో వేసినట్లయితే మూడు నెలలకు అది వార్మి కంపోస్టుగా తయారవుతుంది ఈ కంపోస్ట్ ని పంట పొలాల్లో పంట దిగుబడి రావడానికి ఉపయోగించుకోవచనీ తెలియజేశారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ చిలకం శంకర్ , మెట్లు భూపతి, అశోక్, ముంజుపు శ్రీనివాస్, పెట్టా అనిల్ కుమార్, రేపు సింహాచలం, రేవు రాజారావు, ఉపాధి హామీ శ్రామికులు తదితరులు పాల్గొన్నారు.

## కమిషనర్ వ్యవహార శైలిపై చర్యలు తీసుకోండి

### ఆర్డి కి ఫిర్యాదు చేసిన చైర్‌పర్సన్

**విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్:** స్థానిక మున్సిపాలిటీలో కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న సిహెచ్ వెంకటేశ్వర్లు వ్యవహార శైలి బాలేదని అతని పై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ బోను గౌరీశ్వరి, వైస్ చైర్మన్లు కొండపల్లి రుక్మిణి, ఇందుపూరి గుణేశ్వరరావు పాలకవర్గ సభ్యులతో కలసి రీజనల్ డైరెక్టర్ రవీంద్రకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులో మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మను పాలకవర్గ సభ్యుల పట్ల ప్రోటోకాల్ పాటించకుండా అగౌర పరుస్తున్నా రని, ప్రజాపనుల నిమిత్తం కమిషనర్ కు ఫోన్లు చేసిన స్పందించకుండా, కమిషనర్ తో మాట్లాడేందుకు చైర్మన్ చాంబర్లో గంటలసేపు నిరీక్షిస్తున్నప్పటికీ ఆయన కనీస విలువలు ఇవ్వడంలేదని ఈ పద్ధతి మార్చుకో మని చాలాసార్లు తెలియజేసినప్పటికీ ఆయన వ్యవహార శైలిలో ఎటువంటి మార్పు రాలేదన్నారు. ఎన్నికల కోడ్ మార్చి 8వ తేదీన ముగిసినప్పటికీ నేటి వరకు పాలకవర్గ సమావేశాలు నిర్వహించకుండా కాలయావన చేస్తూ ఉద్దేశపూర్వకంగా పాలక వర్గాన్ని కించపరుస్తున్నారని పేర్కొన్నారు.జనవరి నెల నుంచి సమావేశాలు నిర్వహించకుండా కినికు వహిస్తున్నారని, ఎన్నికల కోడ్ ముగిసి రెండు నెలలు కావస్తున్న ఇంతవరకు బడ్జెట్ సమావేశం నిర్వహించలేదని దీని కారణంగా అభివృద్ధిపనులు చేపట్టడం ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. పట్టణంలో జూన్ 1 2 3 తేదీలలో అమ్మవారి జాతర జరగనుందని జాతర నిమిత్తం ఇంతవరకు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టేందుకు పాలకవర్గ సమావేశం ఏర్పాటు చేయకపోవడం ఎంతవరకు సమంజసమన్నారు. పాలకవర్గ సమావేశం నిర్వహించ మని పలుమార్లు కమిషనర్ కు కోరినప్పటికీ నేటికీ ఆయనలో సమావేశం ఏర్పాటు చేయద్దామన్న ఆలోచన కూడా లేకపోవడం చూస్తే పాలకవర్గం పట్ల ఆయనకు ఏమేరా గౌరవం ఉందో అర్థమవుతుందన్నారు. వైసీపీ పార్టీకి చెందిన పాలకవర్గ సభ్యులకు చెందిన భవనాలను తొలగిస్తామంటూ నోటీసులు జారీ చేయడం చూస్తే ఈయన ఏమేర అధికార పార్టీకి తలవంచి పనిచేస్తున్నారో అర్థమవుతుందన్నారు. ఈనెల పాలకవర్గ సమావేశం ఏర్పాటు చేయకపోతే పర్యవసానం వేరేవిధంగా ఉంటుందని హెచ్చరించారు. ఈ విషయంపై స్పందించిన రీజనల్ డైరెక్టర్ రవీంద్ర మాట్లాడుతూ వీలైనంత త్వరలో ఈ నెలలో సమావేశం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని కమిషనర్ కు ఆదేశించారు. కార్యక్రమంలో వైసిపికి చెందిన పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

### డెంగ్యూ వ్యాధిపట్ల ప్రతీఒక్కరూ

## అవగాహన కలిగిఉండాలి : డా. జగన్మోహన్

### జిల్లా కేంద్రంలో జాతీయ డెంగ్యూ దినోత్సవం

**విశాలాంధ్ర-బెలగాం/పార్వతీపురం టౌన్ :** డెంగ్యూ నివారణలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని వైద్యారోగ్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టీ. జగన్ మోహనరావు అన్నారు. జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ కమీషనర్ సిహెచ్.వెంకటేశ్వర్లతో కలిసి మలేరియా శాఖ అధికారులు, సిబ్బంది, వైద్య సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది ర్యాలీలో పాల్గొని మున్సిపల్ కార్యాలయం నుండి ప్రారంభించి ప్రధాన రహదారి మీదుగా ఆర్టీసీ కాంప్లెక్స్ కూడలి వరకు డెంగ్యూ నివారణ నినాదాలు చేస్తూ మానవహారం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా డాక్టర్ జగన్మోహన్ మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి ఎడిస్ దోమ కాటు వల్ల వ్యాపిస్తుందని, ఇవి ముఖ్యంగా పగటి పూట కుట్టే దోమలని తెలిపారు. ఒక్కసారిగా వచ్చే అధిక జ్వరం, తలనొప్పి, కంటి వెనుక భాగంలో నొప్పి, కండరాల నొప్పులు, చర్మంపై గుండ్రటి ఎర్ర మచ్చలు డెంగ్యూ లక్షణాల్లో ముఖ్యంగా ఉంటాయన్నారు. డెంగ్యూ నిర్ధారణకు ఎన్ఎస్1 కిట్లు ఆరోగ్య కేంద్రాల్లో, క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉన్నాయన్నారు. డెంగ్యూ నియంత్రణకు ఆరోగ్య, మున్సిపల్, పంచాయతీ రాజ్ శాఖలు సయుక్తంగా పలు చర్యలు తీసుకోవడం జరుగు తుందని దోమల నివారణ చర్యల్లో భాగంగా ప్రస్తుతం స్ప్రేయింగ్ కార్యక్రమం కొనసాగుతుందని, అలాగే ఫ్రైడే డ్రైడే, ఎఎల్ఓ, ఐఎస్ఎస్, ఫాగింగ్ కార్యక్రమాలు చేపట్టడం జరుగుచున్నదని తెలిపారు. ప్రతీ ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని, నీరు నిల్వ లేకుండా చూసుకొని, ఉపయోగించే నీటి తొట్టెలపై మూతలు ఉంచడం వంటి జాగ్రత్తలు పాటిస్తూ, డెంగ్యూ దోమ ఉత్పత్తిని అరికట్టడంలో భాగస్వాములు కావాలని కోరారు. చిన్న,చిన్న చర్యలు పెద్ద వ్యాధుల నిరోధానికి దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సిహెచ్. వెంకటేశ్వర్లు, ఎఎంఓ సూర్యనారాయణ, జిల్లా కన్సల్టెంట్ రామచంద్ర, శానిటరీ ఇన్స్పెక్టర్ కె.వి పకీర్ రాజు, ఎఎస్ఓ వీరినాయుడు, హెల్త్ సూపర్వైజర్ పుష్ప, వైద్య సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ వ్యవహారాలపై దృష్టి సారించి న్యాయం చేయాలి

### జాతరకు తాగునీటి ఇబ్బంది లేకుండా చూడాలి

**విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్:** మున్సిపాలిటీలో గత కొన్ని నెలలుగా జరుగుతున్న అక్రమ వ్యవహారాలపై దృష్టి సారించి న్యాయం చేకూర్చాలని, త్వరలో జరగనున్న గ్రామ దేవత జాతరకు ప్రజలకు ఇబ్బంది లేకుండా తాగునీటి సౌకర్యం కల్పించాలని కోరుతూ శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో రీజనల్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అధికారి రవీంద్రకు మాజీ మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, అమ్మవారి జాతర ఉత్సవ కమిటీ సభ్యులు గొర్లి వెంకటరమణ, పట్టణ పౌర సంక్షేమ సంఘం కార్యదర్శి పాకల సన్యాసిరావు,కార్మిక సంఘ నాయకులు జి వెంకటరమణ, బిజెపి రాష్ట్ర నాయకులు సురగాల. ఉమామహేశ్వరరావు లు వినతి అందజేశారు. అనంతరం రీజనల్ డైరెక్టర్ తో వారు మాట్లాడుతూ ఈ మున్సిపాలిటీలో గత కొన్ని నెలలుగా ప్రజా సంక్షేమాన్ని పక్కనపెట్టి, కమిషనర్ గా విధుల్లో చేరిన సిహెచ్ వెంకటేశ్వర్లు నాటి నుంచి నేటి వరకు పాలకవర్గ సమావేశాన్ని నిర్వహించకుండా, మున్సిపల్ నిబంధనలను పక్కనపెట్టి తన వ్యక్తిగత ఆదేశాలతో మున్సిపాలిటీని పక్క తోవ పట్టిస్తున్నారని అన్నారు.ఇటీవల నిర్వహించిన ఆశీల వేలంపాట తో పాటు, పలు అభివృద్ధి పనులకు ముందస్తు అనుమతి తీసుకోవడమే దీనికి నిదర్శనం అన్నారు. గత ఐదు నెలలుగా సమావేశాలు జరగడంలేదని పాలకవర్గం రద్దు అయితే ముందస్తు అనుమతులు చెల్లుబాటు అవ్వవన్న విషయం కమిషనర్ కు తెలియదా అన్నారు. పట్టణంలో నేటి వరకు పన్నులు వేయని ప్రభుత్వ కార్యాలయాలు, షాపింగ్ కాంప్లెక్స్ లు చాలా ఉన్నాయని పన్నులు వేయకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టిస్తున్నారన్నారు. జూన్ నెలలో జరిగే అమ్మవారి జాతరకు నేటి వరకు కనీసం ఏర్పాట్లు చేయకపోవడం, కనీసం కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేయక పోవడం కమిషనర్ నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. నేటికీ మున్సిపాలిటీలో వారానికి ఒకరోజు తాగునీరు ఇచ్చే సాంప్రదాయం కొనసాగుతుందని ఇదే జరిగితే రేపు జరగబోయే అమ్మవారి జాతరలో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని, పట్టణంలో నిరాశ్రయులకు మున్సిపాలిటీ నిరాశ్రయుల వసతిగృహాన్ని ఏర్పాట చేసిందని ఈ వసతి గృహంలో 24 మంది నిరాశ్రయులు ఆకలి కేకలతో అలమటిస్తున్నారని వారి బాగోగులు చూసేందుకు పాలకవర్గం ఆమోదించిన స్వచ్ఛంద సంస్థకు నేటికీ కమిషనర్ ఆదేశాలు ఇవ్వకపోవడం పాలకవర్గ ఆమోదాన్ని విస్మరించడమే అవుతుందన్నారు. ఈ విషయాలపై తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని లేనిచో ఉన్నతాధికారులకు ఫిర్యాదుచేయడం జరుగుతుందని హెచ్చరించారు.

## సచివాలయ ఉద్యోగుల తీరే వేరు...!

- సమయానికి రారు...! కార్యాలయంలో ఉండరు...?
- అధికారులకై ప్రజల ఎదురుచూపులు

**విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్:** గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థ గ్రామస్థాయి లోనే ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని భావించినప్పటికీ అది అధికారుల నిర్లక్ష్యం మూలంగా ప్రజలకు శాపంగా మారుతుంది. ఆయా సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు ఏ సమయానికి వస్తారో ఎప్పుడు వస్తారో ఎక్కడ ఉంటారో తెలియక అర్జీదారులు సచివాలయాలు చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. చిన్న చిన్న సమస్యలు క్షేత్రస్థాయిలోనే ప్రజలకు చేరువలో పరిష్కరించాలని ఉద్దేశంతో గత ప్రభుత్వము సచివాలయ వ్యవస్థను స్థాపించి 11 రకాల సేవలను ప్రజలకు అందుబాటులో ఉంచింది. అప్పటి ప్రభుత్వ ఆలోచన మంచిదైనప్పటికీ అది ఆచరణలో మాత్రం సక్రమంగా నడవడం లేదు. దీంతో గ్రామాల్లో ఉన్న సచివాలయ వ్యవస్థ రోజుకు వివాదాస్పదమవుతుంది. 11 రకాల సేవలు కాదు కదా కనీసం అర్జీదారుల యొక్క సమస్యను వివరించుకునేందుకు ఒక్క అధికారి కూడా ఆయా కార్యాలయంలో దర్శనమివ్వకపోవడం విచారకరం. మండలంలో గల 30 పంచాయతీల్లో చాలా వరకు సచివాలయాలు పూర్తిస్థాయి భవనాలతో కార్యాలయాలలో అందుబాటులో ఉన్నాయి. ఇందు లో ప్రధానంగా అత్యంత పెద్ద పంచాయతీ అయినా తాళ్లబరిడి సచివాలయ అధికారుల తీరు చూసి ప్రజలు మండి పడుతున్నారు బుధవారం వారి వారి సమస్యలను అధికారులకు తెలి యజేసేందుకు వెళ్లిన అర్జీదారులు ఉదయం 11 అవుతున్న ఏ ఒక్కరు రాకపోవడంతో చేసేది ఏమీ లేక ఖాళీ కుర్చీలు చూసి ఆశ్చర్యానికి లోనయ్యారు. చాలా సమయం ఎదురు చూసిన తర్వాత ఒకరిద్దరు అధికారులు హడావిడిగా వచ్చి ఏవో కల్లబొల్లి కబుర్లు చెప్పారు తప్ప బాధిత ప్రజల సమస్య మాత్రం పరిష్కారం చూపలేదు. సచివాలయ వ్యవస్థ పై ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం మూలంగానే ఈ విధంగా జరుగుతుందని ప్రజలు మండిపడుతున్నారు. సమయానికి ఒక్కరూ కూడా అందుబాటులో ఉండడం లేదని వారు ఆరోపిస్తున్నారు. తమ తమ సమస్యలు పరిష్కారం అవుతాయో లేదో తెలియదుగానీ అధికారుల కోసం ఎదురు చూస్తూ సమయం మాత్రం వృధా అవుతుందని అర్జీదారులు అంటున్నారు.

## పీఎం జన్ మన్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తిచేయాలి

### ఐటీడిఏ పీఓ అశుతోష్ శ్రీవాస్తవ

**విశాలాంధ్ర-పార్వతీపురం :** పార్వతీపురం ఐటిడిఏ పరిధిలో చేపడుతున్న పీఎం జన్ మన్ గృహ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తిచేయాలని ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం తన ఛాంబరులో గృహనిర్మాణాలు, ఉపాధిహామీపనులపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటీడిఏ పరిధిలో నిర్మితమవుతున్న పీఎం జన్ మన్ గృహ నిర్మాణాలపై అధికారులు మరింత ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గృహ నిర్మాణాలపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నాయని, కావున నిర్దేశించిన లక్ష్యాల మేరకు సకాలంలో పూర్తిచేయాలని ఆదేశించారు. గృహ నిర్మాణాల ప్రగతిలో అందరూ శాఖాధిపతులకు పంచాయితీలను కేటాయించడం జరిగిందని,ఆ మేరకు అధికారులందరూ ప్రతి రోజు గృహ నిర్మాణ పనులను పర్యవేక్షించి త్వరగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అదేవిధంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న పనులతో పాటు ఏపీడీలు, పీహెచ్ఓలు సమన్వయం చేసుకొని ఐటిడిఏ పరిధిలో గల మండలాలలో జీడి మొక్కల పెంపకానికి ప్రోత్సహించాలని పేర్కొన్నారు. రానున్న జిల్లాలో జీడి పిక్కల కొనుగోళ్లకు మంచి అవకాశాలు ఉన్న నేపథ్యంలో ఈ పెంపకం వలన గిరిజనులకు ప్రయోజనకరంగా ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈసమావేశంలో పీఏఓ శ్రీనివాస్, వెలుగు ఏపీడీ వై.సత్యంనాయుడు, పీహెచ్ఓ మణిభూషణ్, ఉపాధిహామీ ఏపీడీ సురేష్ నాయుడు, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఆర్.కృష్ణవేణి, డిప్యూటీ ఈఓ జ్ఞానప్రకాష్, ఏపీఓ మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో వార్డు మెంబర్ మృతి

**విశాలాంధ్ర-రాజవొమ్మంగి:** మండల కేంద్రం లోని కొంగర వెంకట రెడ్డి వీధిలో నివాస ముంటున్న వెచ్చం బేబీ టిడిపి వార్డ్ మెంబర్ గురువారం అస్వస్థతకు గురికావడంతో రాజవొమ్మంగి పిహెచ్‌సికి తరలించగా మెరుగైన చికిత్స కోసం అంబులెన్స్ సహాయంతో కాకినాడ జి జి హెచ్ కు తరలించారు చికిత్సలు జరుగుతుండగా శుక్రవారం గుండె పోటుతో మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు ఈమె మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి, ప్రజాప్రతినిధులు గొల్లపూడి పెద్దిరాజు,సర్పంచ్ రమణి,వార్డ్ మెంబర్లు పలువురు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## కింద్ర లో డెంగ్యూ నివారణ ర్యాలీ

**విశాలాంధ్ర రాజవొమ్మంగి:** రాజవొమ్మంగి మండలం లాగ రాయి వైద్య సిబ్బంది కింద్రా గ్రామంలో డెంగ్యూ వ్యాధి నివారణ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిపి గోము వెంకటలక్ష్మి మాట్లాడుతూ డెంగ్యూ మలేరియా సోకకుండా పరిసరాలు, నివాసాలు, శుభ్రంగా ఉంచు కోవాలని, అలాగే దోమలమందు పిచికారి సమయంలో ప్రజలు సహకరించి ఇంటి బయట లోపల దోమల మందు పిచికారి చేయించాలని తెలిపారు,ఈ కార్యక్రమంలో ,ఎమ్ దుర్గా ప్రసాద్,పంచాయతీ సెక్రటరీ రవి కుమార్, మెడికల్ సిబ్బంది జీడీ కృపానందం,ఎమ్ సోమినాయుడు సిహెచ్ రామిరెడ్డి, సచివాలయం సిబ్బంది,మెడికల్ ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.

## డాన్స్ చేస్తూనే అనంత లోకాలకు...

**విశాలాంధ్ర-పాలకొండ:** పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ మండలం భాసూరు గ్రామంలో హృదయ విధారకర సంఘటన చోటుచేసుకుంది, వివరాల్లోకి వెళితే గురువారం రాత్రి గ్రామంలో కళ్యాణ వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా డీజే ఏర్పాటు చేయగా అంతవరకు ఆనందంతో నాట్యం చేస్తూ పెళ్లి ఊరేగింపు వేడుకలో పాల్గొన్న సుంకరి బంగారు నాయుడు(45) వ్యవసాయ కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తూ ఉండేవాడు ప్రస్తుతం పాతశాల విద్యా కమిటీ అధ్యక్షుడిగా కూడా కొనసాగుతూ ఉన్నాడు డీజే ముందు ఆనందంగా డాన్స్ చేస్తూ ఒక్కసారిగా కుప్ప కూలిపోయాడు. ఎప్పటికీ లేవలేక పోవడంతో హుటాహుటిన స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి పాలకొండకు తీసుకొచ్చారు అప్పటికే అతడు మృతిచెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు బంగారు నాయుడుకు భార్య ఇద్దరు కుమార్తెలున్నారు. ఇంటి యజమాని ఆకస్మికంగా మృతి చెందడంతో ఆ కుటుంబంతో

## ప్రజల భాగస్వామ్యంతో డెంగ్యూ నియంత్రణ

### వైద్యాధికారి రాంబాబు

**విశాలాంధ్ర -దుంబ్రిగుడ:** ప్రజల భాగస్వామ్యంతో డెంగ్యూ నియంత్రణ సాధ్యమని మండల వైద్య అధికారి రాంబాబు అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య అధికారి రాంబాబు ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం సందర్భంగా వైద్య సిబ్బంది ఫ్లెక్సీలతో దుంబ్రిగూడ పురవీధుల గుండా డెంగ్యూ పై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. మురుగునీరు నిల్వ లేకుండా చేసినట్లయితే డెంగ్యూ నివారణ చేయవచ్చు అన్నారు. ప్రజల్లో మూడవ నమ్మకాలను తొలగించవలసిన బాధ్యత మన అందరి పైన ఉందని చెప్పారు. ప్రతి గ్రామ పరిసరాలతో పాటు ప్రతి నివాసగృహాల చుట్టూ పాత వస్తువులతో పాటు వ్యర్థ పదార్థాలు లేకుండా జాగ్రత్తపడినట్లయితే సులువుగా డెంగ్యూ నివారణ చేయవచ్చు అని చెప్పారు. ఎవరికైనా ఎటువంటి లక్షణాలున్న తక్షణమే స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఆశ్రయించాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కేసులను త్వరితగతిన పరిష్కారమయ్యేలా చూడండి : ఎస్పీ

**విశాలాంధ్ర -జియ్యమ్మవలస:** పోలీస్‌స్టేషన్లలో ఉన్న పరిస్కారం కానీ సమస్య లన్ని త్వరిత గతిన పూర్తి అయ్యేలా చూడాలని పోలీస్ అధికారులను సిబ్బందిని జిల్లా ఎస్.పి. ఎస్వి. మాధవరెడ్డి ఆదేశించారు. శుక్రవారం మండలంలో గల చినమేరంగి సర్కిల్ ఆఫీస్ చిన మేరంగి జియ్యమ్మ వలస పోలీస్ స్టేషన్ లను ఆయన ఆకస్మికంగా పరిశీలించారు.ముందుగా స్టేషన్ మొత్తం పరిశీలించిన అయన తరువాత అనేక విషయాలపై ఆరా తీశారు.ముఖ్యంగా పరిష్కారం కానీ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని అంతేకాక సైబర్ నేరాలు అరికట్టేందుకు తీసుకో వలసిన చర్యలపై ఆయన సిబ్బందికి వివరిస్తూ మొత్తుపదార్థాలు గంజాయి సరఫరా చేస్తున్న ముఠాలపై ప్రత్యేకమైన నిఘా ఉంచాలని ఆయన ఆదేశించారు రోడ్డు ప్రమాదాలు నివారణ మైనర్ డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపడం నాటు సారా నియంత్రణ తదితర అంశాలపై పూర్తి సూచనలు సలహాలు ఇస్తూ ఇవి తక్షణమే అమలు చేయాలని ఆదేశించారు తర్వాత పోలీస్ కుటుంబాలలో ఉన్న సమస్యలపై ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో చిన మేరంగి సర్కిల్ ఇన్స్పెక్టర్ టీవీ తిరుపతిరావు ఎస్సై లు పి అనీష్,ఎమ్. ప్రశాంత్ కుమార్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## లక్ష్య సాధన... సాధ్యమా...?

### మన ఇల్లు ...మన గౌరవం పురోగతి శూన్యం

### కనిపించని అధికారుల్లో చిత్తశుద్ధి

### సమన్వయ లోపంతో ముందుకు సాగని గృహ నిర్మాణం

**విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్:** లబ్ధిదారులకు మరింత అవగాహన కల్పించి వారికి ప్రభుత్వం మంజూరుచేసిన ఇంటి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని ఉన్నత అధికారులు ఆదేశాలు జారీ చేయడమే కాకుండా ఈ నెలాఖరునాటికి సతశాతం లక్ష్యసాధన చేయాలని స్వయంగా జిల్లా కలెక్టర్ ఆదేశించినప్పటికీ క్షేత్ర స్థాయిలో మాత్రం ఇంటి నిర్మాణాల్లో పురోగతి కనిపించడం లేదు. రోజులు గడుస్తూ గడువు పూర్తవుతున్నప్పటికీ గృహ నిర్మాణాలు మాత్రం నత్త నడకన సాగుతున్నాయి. ముఖ్యంగా ఆయా పంచాయితీలకు ప్రభుత్వ నియమించిన ప్రత్యేక అధికారుల మధ్య సమన్వయలోపంతో గృహ నిర్మాణాల్లో ఎక్కడ కూడా పూర్తికాలేదు. ఇంటి నిర్మాణాలకు సంబం ధించి బేస్మెంట్ పనులు, గోడలు, సేడ్లు వంటివి చేపట్టి లబ్ధిదారులు అర్ధాంతరంగా వదిలేశారు. గృహ నిర్మాణ శాఖ అధికారులు చెబుతున్న లెక్కల ప్రకారం మండలానికి 2507 ఇల్లు నిర్మాణాలకు ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. ఇందులో ఇప్పటికీ 1812 మాత్రమే పూర్తయ్యాయి. మిగిలినవన్నీ వివిధ దశల్లో అర్ధాంతరంగా నిలిచిపోయి ఉన్నాయి ప్రధానంగా బిబిఎల్ క్రింద 250 ఇల్లు నిలిచిపోయి ఉంటే పీవీ, బిఎల్, ఎల్ఎల్, ఆర్సి, ఆర్ ఎల్ తదితర విభాగాలకు చెంది మిగిలిన గృహ నిర్మాణాలు అభ్యంతరంగా గోడలు పునాదులు స్లాబ్ ఎత్తు వరకు వచ్చి నిలిచిపోయి ఉన్నాయి. దీనికి తోడు ఇటీవల మండల పరిధిలో గల సవర గధభ తెగలకు చెందిన గిరిజనుల కోసం ప్రత్యేకించి పివిటిజి ద్వారా అదనంగా మరో 18 ఇల్లను మంజూరు చేశారు. ఇందులో సంఘం వలస పంచాయతీ 2, తాళ్లబరిడి 1, గోచక్క 1 పులిగుమ్మి ఒకటి, సూడిగా ఒకటి తదితర విధంగా ఉన్నాయి. ఈ నిర్మాణాలను కూడా త్వరగా ప్రారంభించాలని హౌసింగ్ అధికారులు మండల ప్రత్యేక అధికారులు లబ్ధిదారులకు సూచిస్తున్నప్పటికీ ఎక్కడా కూడా పనులు మొదలు కాలేదన్నది అక్షర సత్యం. ఈ పథకం కింద ఒక్కో లబ్ధిదారుడికి 2,39,000 ను ప్రభుత్వం మంజూరు చేస్తుంది. గృహ నిర్మాణాల పరిస్థితి ఈ విధంగా ఉంటే ఇటీవల రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటుచేసిన కూటమి హయాంలో అర్ధాంతరంగా నిలిచిపోయిన గృహనిర్మాణాలకు త్వరగా పూర్తి చేయా లన్న సంకల్పంతో అదనంగా ప్రభుత్వం నిధులను కూడా మంజూరు చేసింది ఈ విధంగా వివిధ దశల్లో ఉన్న 362 గృహాలకు సంబంధించి ప్రభు త్వం నుంచి అదనపు సహాయం కూడా నేరుగా లబ్ధిదారుడి ఖాతాలోనే జమ చేశారు. అయినప్పటికీ నిర్మాణాలు మాత్రం జరగకపోవడంతో ఏమిచేయాలో తెలియక హౌసింగ్ అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ఒకవైపు ఉన్నతాధికారుల ఒత్తిడి, మరోవైపు లబ్ధిదారుల నిర్లక్ష్యం కలిసి అడకత్తెర్లో పోక చెక్కల తమ పరిస్థితి మారిందని హౌసింగ్ అధికారులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఈ ఒత్తిడితో ఉద్యోగాలు చేయలేక పోతున్నామని తమకు ఇతర శాఖలోకి బదిలీ చేయాలని స్వయంగా మండల హౌసింగ్ అధికారి చిరంజీవి ఆ శాఖ ఉన్నతాధికారులను వేడుకోవడం గమనార్హం. కూటమి హయాంలో అదనపు సహాయం కింద ఆర్ ఎల్ దశలో ఉన్న ఇంటికి 30000 బిఎల్ దశలో ఉన్న ఇంటికి 15 000,ఆర్సీ దశలో ఉన్న ఇంటికి 40 వేలు ఎస్సీ ఎస్టీ బీసీ లబ్ధిదారుల ఖాతాలోకి నేరుగా జమ చేస్తున్నారు. ఈ ప్రక్రియ కూడా జరిగిపోయినప్పటికీ పనుల్లో మాత్రం ఏ మాత్రం పురోగతి కనిపించడం లేదు. మొత్తం మీద మన ఇల్లుబి మన గౌరవం ద్వారా ఎక్కడికి అక్కడ ప్రచారం అయితే చేస్తున్న తప్ప అది ఆచరణలో మాత్ర కనిపించడం లేదు. ఈ పథకం ద్వారా ప్రభుత్వము లబ్ధిదారుల ఖాతాలోకి నిధులు అయితే జమ చేసిన తప్ప నిర్మాణాలు పై దృష్టి సారించడం లేదు .ముఖ్యంగా హౌసింగ్ శాఖ అధికారులు ,ఆయా పంచాయతీ ప్రత్యేక అధికారుల మధ్య సమన్వయ లోపంతోనే లబ్ధిదారులపై ఒత్తిడి తీసుకురాలేకపోతున్నారన్నది బహిరంగ రహస్యం. ఈ ఒక్క కారణం తోనే మండలంలోని ఇంటి నిర్మాణ పనులు ఎక్కడ వేసిన గొంగళి ఎక్కడన్నా చందంగా మారాయి. లబ్ధిదారుల ఖాతాలో ప్రభుత్వం జమ చేసిన డబ్బులను దుర్వినియోగం చేస్తున్నారు తప్ప సద్వినియోగం చేసుకొని ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకుందామన్న ఆలోచనలు అయితే లబ్ధిదారులు కనిపించడం లేదు. అధికారులు ఒత్తిడి చేస్తే ప్రభుత్వం వేసిన డబ్బులు వెనక్కి ఇవ్వాలా లేదా తమపైన ఎందుకు ఒత్తిడి చేస్తున్నారని లబ్ధిదారులే కొన్నిసందర్భాల్లో అధికారులను నిలదీస్తున్నా రంటే, సొంత ఇళ్ళను నిర్మించుకునేందుకు వారిలో ఎంత ఆసక్తి ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ పరిస్థితుల్లో మన ఇల్లుబి మన గౌరవం ద్వారా సొంత ఇంటి నిర్మాణ పనులు సతశాతం జరుగుతాయన్నది ప్రశ్నార్థకంగానే ఉంది.

## రైతుల ఆదాయాభివృద్ధి పెంచేందుకు కృషి చేయాలి : కలెక్టర్

**విశాలాంధ్ర-గరుగుబిల్లి/పార్వతీపురం :** ప్రణాళికా బద్ధంగా పనిచేసి పాడి రైతుల ఆదాయ వృద్ధి రేటు పెంచాలన్న లక్ష్యంతో కృషి చేయాలని జిల్లా కలక్టర్ ఎ శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. స్థానిక ఉద్యానవనకళాశాలలో వ్యవసాయ అనుబంధ రంగాల కన్వర్జెన్స్ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. వ్యవసాయ అనుబంధ రంగ రైతుల ఆదాయం రెట్టింపు చేసి జీవన ప్రమాణాలను వృద్ధి చేసి తద్వారా రాష్ట్ర జి డి పీ, జి ఎస్ డిటి స్థాయి 15 నుంచి 20 శాతం వృద్ధి రేటు సాధించాలన్న లక్ష్యంతో పనిచేయాలని అన్నారు. అందుకు ప్రణాళికా బద్ధంగా పాలు, గుడ్లు, మాంసం ఉత్పత్తులు పెంచడం, కోళ్లు, ఆవులు, జీవాల పెంపకం పెరిగేలా కృషి చేయాలని సూచించారు. పాల ఉత్పత్తి పెరగడానికి ట్రిపుల్ ఎస్ (లింగ నిర్ధారణ సెమెన్) సరఫరా చేసి ఆడ జాతి దూడలు వృద్ధికి తోడ్పాటు అందించాలని అన్నారు. పాడి రైతులకు పశువుల పెంపకం నిర్వహణ ఖర్చులు భారమైనందున జాతీయ ఉపాధి హామీ పథకం కింద బహువార్షిక పశు గ్రాసాలను సాగు చేయడం, 50 శాతం రాయితీపై సమీకృత దాణా , టీ ఎం ఆర్, చాప్ కట్టర్లు, పాలు పిండే యంత్రాలు అందజేయడం వంటి అవకాశాలను పాడి రైతులకు అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు. పాడి పశువులు మహిళా సంఘాల ద్వారా పంపిణీకి ఆసక్తి ఉన్న లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేయాలని వెటనరీ అసిస్టెంట్లను ఆదేశించారు. మహిళా పాల సొసైటీలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మాంసం అభివృద్ధికి స్త్రీ నిధి నుంచి గొర్రెలు, మేకలు పెంపకం, నట్టల నివారణ( డీ వార్మింగ్) మందులు వేయడం, మాచెర్ల, నెల్లూరు విత్తన పొట్టేళ్లు సరఫరా పై దృష్టి పెట్టాలని, స్వయం సహాయక సంఘాల ద్వారా పెరటి కోళ్లు పంపిణీ చేయాలన్నారు. మండలంలోని నిర్దేశించిన లక్ష్యాల మేరకు పశు గ్రాసం సాగు చేసే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో అభ్యుదయ రైతులతో పాడి రైతులకు మెళుకువలు అందించాలని అన్నారు. నెయ్యి, కోవా, పన్నీరు వంటి పాల ఉత్పత్తులను తయారు చేసి విక్రయించి వ్యాపార వేత్తలుగా తీర్చిదిద్దాలని తద్వారా జీవన ప్రమాణాలను మెరుగు పరచాలని చెప్పారు. జిల్లాలో మినీ గోకులాలను 375 వరకు మంజూరు చేశామని ఇంకా 1500 వరకు మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. ఆరోగ్యకర సమాజానికి ఆరోగ్యం మెరుగుపరుచుకోవాలని అందుకు అవసరమైన గుడ్లు, చేపలు వినియోగం పెంచాలన్నారు. గ్రామాల్లో ప్రతీ పాడి రైతుకు గరిష్ట లాభాలు సాధించేలా వెటర్నరీ సర్జన్లు కృషిచేయాలని కోరారు. కార్యక్రమలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్.మన్మథ రావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కె.రాబర్ట్ పాల్, డి ఆర్ డి ఏ పి డి సుధా రాణి, జిల్లా ఉద్యాన వన అధికారి శ్యామల, ఉప సంచాలకులు డా, పి.రామ్మోహన్, అసిస్టెంట్ డీన్ ఆర్.రాజేశ్వరి, ఈ ఓ,డి ఎల్ డి ఏ డా,రాధా కృష్ణ, పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డా,దీనా కుమార్, డా, మాణిక్య రావు, డా,సన్యాసి రావు, డా,బి.శ్రీనివాస రావు, వెటనరీ అసిస్టెంట్లు, సర్జన్లు, పేరా సిబ్బంది, సచివాలయ పశుసంవర్ధక సహాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**విశాలాంధ్ర-సీతంపేట:** పాలకొండ ఏపీజీఈఏ తాలూకా యూనిట్ నూతన కార్యవర్గం ఎన్నిక. స్థానిక సీతంపేట సమావేశ మందిరం లో కొత్త కార్య వర్గం ద్వారా ఎన్నిక కాబడిన సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. అధ్యక్షులు గా బబ్బురు గణేష్ బాబు, కార్యదర్శి గా పి. రాంజీ, శ్రీకాంత్ అసోసియేట్ ప్రెసిడెంట్ గ, పీవీ భాస్కర్ వైస్ ప్రెసిడెంట్ గ, సునీత జాయింట్ సెక్రటరీ, అనిల్ జాయింట్ సెక్రటరీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా ఏపీజీ ఈఏ జిల్లా నాయకులు నూతల పాటి భరత్ భూషణ్ వ్యవహరించారు. రాష్ట్ర పరిశీలకులుగా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం అధ్యక్షులు శ్రీ రామ చంద్రరావు, జిల్లా అధ్యక్షులు కే. శంకర్ రావు, జిల్లా కార్యదర్శి సింహాచలం,ఐటిడిఏ టైమ్ స్కేల్ ఎంప్లాయిస్ రాష్ట్ర అధ్యక్షులు వై. సతీష్ కుమార్ ఉద్యోగులు అభినందనలు తెలిపారు.

## నీటి ఎద్దడి నివారణ చర్యలు

**విశాలాంధ్ర-వి.ఆర్.పురం:** అల్లూరి సీతారామరాజు జిల్లా చిన్న మట్టపల్లి పంచాయతీ లోని పత్తిపాక గ్రామంలో మంచినీటి మోటర్ యూట్యూబ్ పాడైపోవడం వలన తాగునీటి ఎద్దడి ఏర్పడడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి గమనించిన పంచాయతీ సర్పంచ్ పిట్టా రామారావు ఆధ్వర్యంలో నీటి ఎద్దడి లేకుండా కొత్త మోటర్ ను బిగించి గ్రామ ప్రజలకు తాగునీరు అందించటంతో గ్రామస్తులు ఆయనను అభినందించారు.

## సైనికుల త్యాగాలు వెలకట్టలేనివి

### తిరంగయాత్ర ర్యాలీలో మంత్రి సంధ్యారాణి...

**విశాలాంధ్ర-సాలూరు:** ఇటీవల భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం అవడం దేశ ప్రజలందరకీ ఎంతో గర్వకారణమని, దేశ భద్రతలో సైనికుల పాత్ర మరువలేనిదని రాష్ట్ర మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు.ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడంతో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల పిలుపుమేరకు శుక్రవారం సాయంత్రం సాలూరు లో విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు. తిరంగయాత్రలో మంత్రి సంధ్యారాణి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ రక్షణ కోసం పోరాడుతున్న భారత సైనికులకు మద్దతుగా ప్రతీ ఒక్కరు నిలవాలన్నారు.సైనిక దళాలు చూపిన శౌర్యధైర్య మరియు త్యాగాలకు అభినందనలు తెలిపేందుకు ప్రజల భాగస్వామ్యం తో చేపట్టే గొప్ప విజయయాత్ర తిరంగియాత్ర అని అన్నారు.ఆపరేషన్ సింధూర్ లో భారతదేశం సాధించిన అఖండ విజయానికి దేశం మొత్తం సెల్యూట్ చేస్తుందన్నారు.ఈ కార్యక్రమం లో ఆమెతో పాటు మండల,పట్టణ పార్టీ అధ్యక్షులు ఆముదాల పరమేష్,నిమ్మాది చిట్టి,ఎంపిడిఓ గొల్లపల్లి పార్వతి,తహశీల్దారు వెంకటరమణ,మున్సిపల్ కమీషనర్ డిటివి కృష్ణారావు,నాయకులు కరిబుగత భాస్కరరావు, హర్షవర్ధన్, యుగంధర్,డబ్బికృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## పాత్రుని కోనేరు పవిత్రతను కాపాడండి

**విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్:** స్థానిక జగన్నాథపురం లోని రాయగురు సభ్యులు ప్రజల కోసం నిర్మించిన పాత్రుని కోనేరు పవిత్రతను కాపాడాలని కోరుతూ ఆ కుటుంబ సభ్యులు శుక్రవారం రీజనల్ డైరెక్టర్ రవీంద్ర కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కోనేరు అభివృద్ధికి గతంలో పాలకవర్గం ఆమోదంతో మున్సిపాలిటీ ద్వారా 45 లక్షలు మంజూరు చేసి ఉన్నారని ఆ పనులు నేటికీ మొదలుపెట్టలేదని, స్థానిక శాసనసభ్యులు ఈ కోనేరు అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేసేందుకు హామీ ఇచ్చారన్నారు.అయితే ఈ కోనేరు గట్టుపైన ఆక్రమణలు జరుగుతున్నాయని ఈ ఆక్రమణలు తొలగించమని మున్సిపల్ అధికారులకు చాలాసార్లు విన్నవించడం జరిగిందని, ఇదే విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన స్పందిస్తూ ఆక్రమణలను తొలగించి వారం దినములలోగా రిపోర్ట్ అందజేయాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించారని, పట్టణ ప్రణాళిక విభాగ సిబ్బంది తూతూ మంత్రంగా ఆక్రమణలు చేయరాదని ఒక ఫ్లెక్సీ ని పెట్టారని ఆ ఫ్లెక్సీ తొలగించి యదేచ్ఛగా ఆక్రమణలు చేసుకుంటున్నారన్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఈ పాత్రుని కోనేరుపై ఉన్న ఆక్రమణలను తొలగించి కోనేరు పవిత్రతను కాపాడాలని కోరారు.

## డెంగ్యూ నివారణ సందర్భంగా అవగాహన ర్యాలీ

**విశాలాంధ్ర-జీకే వీధి :** జిల్లా అధికారుల ఆదేశాలు మేరకు, జీకే వీధి పిహెచ్ సి డాక్టర్. వినయ్ కుమార్, సీలేరు సబ్ యూనిట్ అధికారి ఆర్ కన్నబాబు అధ్వర్యంలో రింతాడ సచివాలయం 1, అసరాడ గ్రామంలోడెంగ్యూ నివారణ మాసోత్సవం సందర్భంగా, అవగాహన ర్యాలీ నిర్వహించి, గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. డెంగ్యూ వ్యాధి రాకుండా, ఇంటిలోఇంటి చుట్టుప్రక్కల దోమలు ఉత్పత్తి అయ్యే నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. నీరు నిల్వ ఉండే డబ్బలు తొట్టెలు, నీటి ట్యాంకులు, వాటిపై మూతలు పెట్టాలని సూచించారు. దోమ కాటుకు గురి కాకుండా దోమ తెరలు వాడాలని, ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలి. దోమల నివాసాలను తొలగించండి డెంగ్యూ వ్యాధి నుండి రక్షణ పొందండిని తెలియజేశారు. పైన తెలిపిన అన్ని ఆరోగ్య ప్రయోజనాలు పాటించి , అందరికీ ఆరోగ్యం అందరి బాధ్యత,చేయి చేయి కలుపుద్దాం డెంగ్యూ వ్యాధిని అరికడదాం, పరిశుధ్య నిర్మూలన, వ్యక్తిగత పరిశుభ్రత పాటించి ఆరోగ్యంగా జీవించండిని గ్రామస్తులకు ఆయన సూచనలు చేశారు. అసరాడ గ్రామంలో డెంగ్యూ నివారణ మాసోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జీకే వీధి డాక్టర్ వినయ్ కుమార్ , సీలేరు సబ్ యూనిట్ అధికారి ఆర్ కన్నబాబు,హెల్త్ అసిస్టెంట్ సత్య నారాయణ, ఏఎన్ఎం భాగ్య లక్ష్మీ, సచివాలయం ఏఎన్ఎం కుమారి, ఆశలు, అంగన్వాడీ టీచరు ,పార్వతి, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ కార్యాలయం రావాలంటే భయపడుతున్నారు.



**విశాలాంధ్ర-మక్కువ :** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మర్రి పారమ్మ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మండలంలోని విద్యుత్ శాఖ కార్యాలయం కి అధికారులు పనిచేసేందుకు ఇక్కడకు రావాలంటే భయపడుతున్నారని సాలూరు డి ఈ ఈ తనతో అన్నారని దిగు స్థాయి సిబ్బంది అవినీతి వల్ల ఇలా జరుగుతోందని జడ్పిటిసి మామిడి శ్రీనివాసరావు శుక్రవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ శాఖకు సంబంధించిన చర్చలో ఆ శాఖ లైన్మెన్ హాజరు కావడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే ఇద్దరు ఉద్యోగులు ఏసీబీకి పట్టు పడడం దీనికి కిందిస్థాయి ఉద్యోగులే కారణమని ఆగ్రహం వ్యక్తం చేశారు ఇప్పటికైనా ఉద్యోగులు పనితీరు మార్చుకోకపోతే ఇబ్బందులు తప్పవు అన్నారు. ఇరిగేషన్ జైకానిధులు, ఆర్ అండ్ బి టెండర్లు వెనక్కు మళ్ళీ పోవడం దురదృష్టకరమన్నారు దీనివలన ప్రజలు ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని ఈ సందర్భంగా అన్నారు. ఈ క్రాప్ గురించి ఏవో ను జడ్పిటిసి శ్రీనివాసరావు ప్రశ్నించగా గత ఏడాది 1000 ఎకరాలు చేయలేకపోయామని ఈసారి అలాంటి తప్పులు జరగకుండా చూసుకుంటామన్నారు. సభకు హాజరుకాని పశుసంవర్ధక శాఖ, ఆర్ అండ్ బి శాఖల అధికారులు ఎవరు హాజరు కాకపోవడంతో ఉన్నతాధికారులకు నివేదించాలని ఎంపీడీవోకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డిడి స్వరూపారాని, తహసీల్దార్ షేక్ ఇబ్రహీం వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎస్టీ కమిషన్ చైర్మన్ కి ఎమ్మెల్యే శిరీష విజయభాస్కర్ దంపతుల శభాకాంక్షలు

**విశాలాంధ్ర-రంపచోడవరం:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ చోళ్ళ బొజ్జిరెడ్డి ని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష విజయభాస్కర్ దంపతులు శుక్రవారం రంపచోడవరం లోని వారి నివాసానికి వెళ్లి ఎస్టీ కమిషన్ చైర్మన్ చోళ్ళ బొజ్జిరెడ్డి దంపతులకు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ..

## సచివాలయాల్లో ఎంపీడీవో తనిఖీలు..

**విశాలాంధ్ర-వై.రామవరం:** మండలం లోని కె.ఎర్రగొండ,కోట సచివాలయాలను శుక్రవారం ఎంపీడీవో బాపన్న దొర తనిఖీలు చేశారు.అనుమతి లేకుండా విధులకు దుమ్మా కొడితే జీతాలు నిలుపుదల,క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని సచివాలయ ఉద్యోగులను ఎంపీడీవో హెచ్చరించారు. సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. యర్రంరెడ్డిపాలెం, నూగంటిపాలెం, పుట్టపల్లి గ్రామాలలో మలేరియా జ్వరాలు ఉన్నాయని ప్రతిరోజూ శానిటేషన్ చేపట్టాలని సచివాలయ, పంచాయితీ కార్యదర్శులు కు ఎంపీడీవో ఆదేశించారు.అలాగే గ్రామాల్లో వాటర్ ట్యాంకులు,చెట్టునుండి సంపద కేంద్రాలను పరిశీలించి సూచనలిచ్చారు.ఆయన వెంట ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈ మణికంత పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఆమరణ నిరాహార దీక్ష

**విశాలాంధ్ర-పాలకొండ:** పార్వతీ పురం మన్యం జిల్లా పాలకొండ మండలం కొండాపురం గ్రామంలో గ్రామ కంఠం, స్మశాన,ఆక్రమణలపై అదే గ్రామానికి చెందిన విశ్రాంత ఆర్మీ ఉద్యోగి కరణం మురళి ఆమరణ నిరాహార దీక్షకు దిగారు పాలకొండ మెయిన్ రోడ్ లో సబ్ కలెక్టర్ కార్యాలయం ఆనుకొని ఆయన చేపడుతున్న ఆమరణ నిరాహార దీక్ష శుక్రవారం రెండవ రోజుకు చేరింది కొండాపురం గ్రామంలో జరుగుతున్న భూ అక్రమాలపై గత కొద్ది నెలలుగా ఈయన అధికారులకు జిల్లా స్థాయి నుంచి మండల స్థాయి అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు అయినా అధికారులు పూర్తిస్థాయిలో పరిష్కారం చూపకపోవడంతో చివరికి చేసేది లేక నిరసనదీక్షకు దిగారు ఆయన చేపడుతున్న దీక్షకు కొండాపురం గ్రామంలో పలువురు సంఘీభావం తెలుపుతున్నారు రెండవ రోజు మహిళలు భారీగా వచ్చి ఆయన శిబిరం లో కూర్చుని దీక్ష చేపట్టారు,గ్రామంలో ఉన్న గ్రామ కంఠం స్థలాలలో ఇటీవల కొంతమంది ఆధ్వర్యంలో చేతులు మారాయి నిబంధనలకు విరుద్ధంగా గ్రామకంఠం స్థలాలు క్రయవిక్రయాలకు తావులేదు అయినప్పటికీ ఇవేమీ అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామస్తుల నుంచి తీవ్రస్థాయిలోవిమర్శలు వినవస్తున్నాయి గ్రామ ప్రజలకు వినియోగించే రెండు రోడ్లు సైతం ఈ భూములలో కలిపి అమ్మేశారని మురళి స్థానిక విలేకరులకు తెలిపారు సమస్య పరిష్కారం అయినంత వరకు తన దీక్ష కొనసాగుతుందని ఆయన తెలిపారు.

## డంగభద్ర క్షేత్ర సహాయకునుపై విచారణ

**విశాలాంధ్ర-జియ్యమ్మవలస:** మండలంలో గల డంగ భద్ర పంచాయతీ ఉపాధి హామీ క్షేత్ర సహాయకుడు వావిలపల్లి శ్రీకాంత్ పై శుక్రవారం ఎంపీడీవో కర్రి ధర్మారావు ఆధ్వర్యంలో విచారణ జరిగింది.క్షేత్ర సహాయకుడు చేస్తున్న అక్రమ వసూళ్లపై అక్టోబర్ 8 2024లో జరిగిన సోషల్ ఆడిట్లో 46 మంది వేతనదారులు లిఖితపూర్వకంగా ఆడిట్ బృందానికి ఫిర్యాదు చేశారు దీనిని పరిగణలోకి తీసుకున్న డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ రామచంద్రరావు విచారణ జరపాలని ఆదేశిస్తూ ఎంపీడీవోకు ఆదేశాలు జారీ చేశారు దీనితో శుక్రవారం ఎంపీడీవో కర్రీ ధర్మారావు తో కూడిన కమిటీ విచారణ జరిపారు.ముఖ్యంగా క్షేత్ర సహాయకుడు శ్రీకాంత్ వారానికి ఒక్కొక్క వేతన దారు నుండి 100 రూపాయలు పనికి రాని వారి వద్ద నుండి 200 రూపాయలు చొప్పున వసూలు చేశారని ఆయనపై ప్రధాన ఆరోపణలు.. దీనికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసిన 46 మంది వేతన దారుల్లో 19 మంది ఈ విచారణకు హాజరయ్యి ఇది వాస్తవమే అని విచారణ అధికారికి తెలియజేశారు. విచారణ కు హాజరైన వారి వద్ద నుండి దిగితపూర్వక వాంగ్మూలాన్ని తీసుకున్న ఎంపీడీవో ధర్మారావు బయటకు రాగానే గ్రామస్తులు కొందరు ఆ క్షేత్ర సహాయకుడిని కొనసాగించాలని ఆయనకు మెమోరాండం ఇవ్వడం కొసమెరుపు. దీనిపై ఎంపీడీవో కర్రీ ధర్మారావు విలేకరులతో మాట్లాడుతూ పూర్తి నివేదికను జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ కు పంపిస్తానని అన్నారు ఈయన వెంట కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ ఎం సి హెచ్ సత్య ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్ కు మద్దతుగా పార్వతీపురం లో తిరంగ యాత్ర

- సంఘీభావ ర్యాలీ నిర్వహణ
- జాతీయ జెండాలతో పెద్దఎత్తున కూటమి నేతలతో పాటు స్వచ్ఛంద సంస్థలు, అధికారులు, వైద్యులు, యువత

**విశాలాంధ్ర-పార్వతీపురం :** ఆపరేషన్ సింధూర్‌తో భారతదేశం త్రివిధ దళాల శక్తిని, యుద్ధనీతిని, మన సర్వమత ధర్మాన్ని ప్రపంచ దేశాలకు పరిచయం చేసిన ప్రధాని నరేంద్ర మోదీకి, త్రివిధ దళాల సైనికులకు ధన్యవాదాలు తెలియజేస్తూ శుక్రవారం పార్వతీపురం జిల్లా కేంద్రంలో పార్టీలకతీతంగా "తిరంగ యాత్ర"ను, సంఘీభావ ర్యాలీని నిర్వహించారు. పార్వతీపురం దేశం కోసం పోరాడుతున్న మన సైనికుల త్యాగాలకు వందనంలని,ఆపరేషన్ సింధూర్ ద్వారా పాకిస్తానీయులను మట్టి కరిపించిన భారత్ సైనికులకు అంతా అండగా ఉండాలని,భారత్ మాతాకు జై, మురళి నాయక్ అమర్ రహే, వందేమాతరం అంటూ నినాదాలు చేస్తూ యాత్రను పార్వతీపురం పాత బస్టాండులో ప్రారంభించి అక్కడి నుంచి నాలుగు రోడ్ల జంక్షన్, మెయిన్ రోడ్డు మీదుగా ఆర్టీసీ కాంప్లెక్స్ కూడలి, జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు నిర్వహించారు. పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర మాట్లాడుతూ నాకైతే జాతీయగీతం విన్నా, జాతీయ పథకం చూసినా నాలో తెలియని ఉత్తేజం వస్తుందని, దాన్ని స్ఫూర్తిగా తీసుకొని మన భారతీయ సైనికులకు మద్దతుగా ఈర్యాలీకి పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఈ ర్యాలీలో ప్రతి ఒక్కరూ పాల్గొనడం చాలా ఆనందంగా ఉందన్నారు. మన భారత ప్రభుత్వం మన జవాన్లకు అత్యాధునికరణ మిస్సయిల్స్ ను అందించడం వల్లే ఆపరేషన్ సింధూర్ విజయవంతం చేయడం జరిగిందని, ఇది జాతి ఆనందించదగ్గ విషయమన్నారు. ఇండియాతో పెట్టుకుంటే నామరూపాలు లేకుండా చేస్తామని మన సైనికులు పాకిస్థాన్ కు ఆపరేషన్ సింధూర్ ద్వారా రుజువుచేశారన్నారు. మనం తలచుకుంటే ప్రపంచపటంలో పాకిస్తాన్ మ్యాప్ ఉండదన్నారు. ఆపరేషన్ సింధూర్ కి నాయకత్వం వహించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ధన్యవాదాలు నియోజకవర్గం తరఫున తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈర్యాలీలో జాతీయ జెండాలను పట్టుకొని ఎండలను లెక్కచేయక నినాదాలతో సైనికులకు వందనాలు అంటూ నినాదాలు చేశారు.శాసనసభ్యులు బోనెల విజయ్ చంద్రతో పాటు బీజేపీ జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు,జనసేన నాయకులు బాబు పాలూరు, రెడ్‌క్రాస్ అధ్యక్షులు డాక్టర్ మంచిపల్లి శ్రీరాములు, శ్రీవెంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చలపతిరావు, జిల్లా వైద్యారోగ్య సమన్వయ అధికారి డాక్టర్ నాగభూషణ రావు, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ జగన్ మోహన్ రావు,కర్షక మహర్షి హాస్పిటల్ అధినేత డాక్టర్ రామ్మోహన్రావు, ఐఎంఏ అసో సియేషన్ నేత డాక్టర్ యాల్ల వివేక్, భాస్కర విద్యాసంస్థల అధినేత చుక్క భాస్కరరావు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు జిరవికుమార్, బోనుదేవీచంద్ర మౌళి, పెంట సత్యంనాయుడు, రౌతు వేణు గోపాలనాయుడు, పెంకి వేణుగోపాల నాయుడు,మజ్జి వెంకటేష్, మజ్జి కృష్ణమోహన్, గొరజాన చంద్రమౌళి, పెంకి రామ్మోహనరావు, గొట్టాపు వెంకట నాయుడు, డాక్టర్ భానుప్రసాద్, గౌరు నాయుడు, పురపాలక సంఘ కౌన్సిలర్లు, పురపాలక సంఘ ఉద్యోగులు, అంగన్వాడి ఉద్యోగులు, వైద్యారోగ్య సిబ్బంది, పట్టణంలోని వివిధ విద్యా సంస్థల ఎన్‌సిసి క్యాడెట్లు,అన్నిపక్షాల, సంఘాల నాయకులు, ప్రజలు,యువతీ యువకులు, వైద్యులు, సామాజిక సంస్థల సభ్యులు తదితరులు పాల్గొన్నారు. పార్వతీపురం పట్టణ ఎస్సై జి మురళీధర్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది పాల్గొని బందోబస్తును నిర్వహించారు.

## ఆక్రమణలు అడ్డుకున్న యువకులు అభినందనీయులు

### తహసిల్దార్ రామకృష్ణ

**విశాలాంధ్ర-చింతపల్లి :** మండలంలోని అంతర్ల గ్రామంలో బస్సు షెల్టర్ స్థలం ఆక్రమణ ప్రయత్నాన్ని స్థానిక యువకులు అడ్డుకొని అధికారులకు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే మండల కేంద్రానికి కూతవేటు దూరంలోని అంతర్ల గ్రామంలో ఉన్న బస్సు షెల్టర్ ను జాతీయ రహదారి (ఎన్‌హెచ్ 516ఈ) విస్తరణ నేపథ్యంలో తొలగించారు. ఆ బస్సు షెల్టర్ స్థలాన్ని కొందరు వ్యక్తులు ఆక్రమించేందుకు ప్రయత్నించారు. దీంతో గ్రామంలో కలకలం రేగింది. ఈ ప్రయత్నాన్ని స్థానిక యువకులు వ్యతిరేకించి, అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో విషయం వెలుగులోకి వచ్చింది. ఎన్‌హెచ్ 516ఈ విస్తరణ పనుల్లో భాగంగా అంతర్ల గ్రామంలోని బస్సు షెల్టర్ ను అధికారులు తొలగించారు. ఈ స్థలంలో మరలా బస్సు షెల్టర్ నిర్మాణం చేస్తామని రహదారి విస్తరణ అధికారులు గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ నిర్మాణం కొంత కాలం ఆలస్యం కావడంతో, ఆ స్థలాన్ని కొందరు వ్యక్తులు ఆక్రమించేందుకు యత్నించారు. దీనిని గమనించిన స్థానిక యువకులు వెంటనే ఈ చర్యను వ్యతిరేకించి, గ్రామ ప్రజల సౌకర్యం కోసం ఉద్దేశించిన బస్సు షెల్టర్ స్థలాన్ని కాపాడేందుకు ముందుకొచ్చారు. విషయం తెలుసుకున్న యువకులు స్థానిక మండల రెవెన్యూ అధికారి (ఎంఆర్‌ఓ), పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ లకు, చింతపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై సానుకూలంగా స్పందించిన అధికారులు బస్సు షెల్టర్ స్థలాన్ని కాపాడేందుకు, ఆక్రమణ ప్రయత్నాలను అడ్డుకోవడానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సమాచారం.ఈ ఘటనపై స్థానికులు మాట్లాడుతూ, బస్సు షెల్టర్ గ్రామ ప్రజలకు, ముఖ్యంగా విద్యార్థులు, మహిళలు, వృద్ధులకు ఎంతో అవసరమని, దానిని కబ్జా చేసే ప్రయత్నాలు చేయడం గ్రామ అభివృద్ధికి విఘాతం కలిగిస్తాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. యువకుల చొరవ, అధికారుల సత్వర స్పందనతో బస్సు షెల్టర్ స్థలం ఆక్రమణ ప్రమాదం నుంచి బయటపడినట్లు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. అధికారులు త్వరలో బస్సు షెల్టర్ నిర్మాణాన్ని పూర్తి చేసి, గ్రామ ప్రజల సౌకర్యార్థం అందుబాటులోకి తీసుకురావాలని కోరుతూ స్థానికులు తహసిల్దార్ రామకృష్ణకు లిఖితపూర్వక వినతిపత్రం సమర్పించారు.

## మన్యంలో గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి

### ఐటిడిఎ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి

**విశాలాంధ్ర-సీతంపేట:** పీఎం జన్ మాన్ ద్వారా మంజూరైన గృహాలను త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేయాలని ఐటీడీఏ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన సీతంపేట మండలంలోని పెద్దగూడ గ్రామం, మండ దీసరిగూడ గ్రామాలను పరిశీలించి గృహ నిర్మాణ లబ్ధిదారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణాలను వేగవంతం చేయుటకు చర్యలు తీసుకోవాలని అన్నారు. నిర్మాణాలు చేపడుతున్న గృహాలకు బిల్లులు చెల్లిస్తామని, ఇప్పటివరకు పెట్టిన బిల్లులకు ఈ నెలాఖరులోగా చెల్లిస్తామని అన్నారు. మంజూరైన గృహాలను అక్టోబర్ నాటికి పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు ఈ కార్యక్రమంలో సీతంపేట ఎంపీడీవో, హౌసింగ్ ఏఈ వెంకటేష్ ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## -సీబీఎస్ఇ ఫలితాలలో ముంచింగ్ పుట్ ఏకలవ్య విద్యార్థుల ప్రతిభ

### - ఇంటర్ బైపీసీలో స్టేట్ ఫస్ట్ -సెకండ్ ర్యాంకులు కైవసం

**విశాలాంధ్ర-అరకులోయ:** ఈనెల 13వ తేదీ మంగళవారం దేశవ్యాప్తంగా విడుదలైన సిబిఎస్ఇ 10, 12వ తరగతి ఫలితాలలో అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు లోయ నియోజకవర్గం ముంచింగి పుట్ ఏకలవ్య రెసిడెన్షియల్ మోడల్ పాఠశాల, కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. 10వ తరగతి పరీక్షలకు మొత్తం 57 మంది హాజరుకాగా 57 మంది పాసయ్యారు. ఈ పాఠశాల విద్యార్థిని కే. చందన 95% మార్కులతో అల్లూరు జిల్లాకే ప్రథమ స్థానం పొందగా, 92 శాతం మార్కులతో ఎం. కుసుమ జిల్లా ద్వితీయ స్థానం పొందింది. అలాగే 12వ తరగతి పరీక్ష ఫలితాలలో శత శాతం ఉత్తీర్ణత లభించింది. మొత్తం 78 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుగా 78 మంది కూడా ఉత్తీర్ణత సాధించారు. ఈ కళాశాలలో చదువుతున్న డి.వంశీ బైపీసీ గ్రూపులో 437 మార్కులు సాధించి పాఠశాలకు ఫస్ట్ రావడమే కాకుండా బైపిసి గ్రూపులో రాష్ట్ర మొదటి ర్యాంకు సాధించారు. అదేవిధంగా కళాశాల విద్యార్థిని జి సావిత్రి బైపిసి గ్రూపులో నాలుగు వందల ముప్పై మూడు మార్కులు సాధించి పాఠశాల సెకండ్ ర్యాంక్ సాధించడమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా బైపిసి గ్రూపులో ద్వితీయ స్థానం పొందారు. సీబీఎస్ఇ ఫలితాలలో ముంచింగి పుట్ ఏకలవ్య రెసిడెన్షియల్ మోడల్ పాఠశాల, కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు కళాశాలకు మంచి పేరు తీసుకురావడం తో విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేయడమే కాకుండా విద్యార్థుల విద్యా ఉన్నతకి అహర్నిశలు కృషిచేసిన ప్రిన్సిపాల్ కేశవరావును అభినందిస్తున్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అది సీబీఎస్సీ ఫలితాలలో శత శాతం ఉత్తీర్ణత రావడమే కాకుండా 12వ తరగతిలో స్టేట్ ఫస్ట్ సెకండ్ ర్యాంకులు సాధించడం గొప్ప విషయం అన్నారు. ప్రిన్సిపాల్ కేశవరావుతో పాటు బోధనా సిబ్బంది, బోధ నేతర సిబ్బంది కృషి కూడా మరువలేనిదని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. సీబీఎస్ ఇ ఫలితాలలో ముంచింగ్పుట్ ఏకలవ్య పాఠశాల కళాశాల విద్యార్థుల ప్రతిభ అల్లూరి సీతారామరాజు జిల్లాకే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా మంచి పేరు తీసుకువచ్చిందని జిల్లా ప్రజలు గొప్పగా చెప్పుకుంటున్నారు. కాగా అత్యుత్తమ ఫలితాలు సాధించిన ముంచింగ్ పుట్ ఏకలవ్య మోడల్ పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ కేశవరావు శుక్రవారం పాత్రికేయలతో మాట్లాడుతూ అత్యుత్తమ ఫలితాలకు విద్యార్థుల పట్టుదల కారణమైతే తల్లిదండ్రుల నమ్మకం బోధనా సిబ్బంది కృషి, బోధ నేతర సిబ్బంది శ్రమ ఇమిడి ఉందన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో కూడా అత్యున్నత ఫలితాలు సాధించే విధంగా కృషి చేస్తామని, ఈ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించే రీతిలో వారికి అన్ని విధాలుగా చైతన్య పరుస్తూ ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ వారిని ఉత్సాహపరుస్తూ ముందుకు సాగేలా శిక్షణ ఇస్తామని ప్రిన్సిపల్ కేశవరావు తెలిపారు. కాగా సిబిఎస్ ఇ ఫలితాలలో శత శాతం ఉత్తీర్ణతతో పాటు మంచిర్యాంకులు సాధించిన పాఠశాల ప్రిన్సిపల్, బోధనా సిబ్బందికి అధికారుల నుండి కూడా అభినందనలు వెల్లి వెతుతున్నాయి.

## ప్రత్యేక శిక్షణ తరగతులు ఎక్కడ...?

**విశాలాంధ్ర-సీలేరు :** సీలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించడం కొరకు ఉపాధ్యాయుల విధులకు హాజరం కావడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. పది పరీక్షల్లో ఫేలిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ తరగతులు ఇవ్వాలని కలెక్టర్, ఐటీడీఏ పీఓ ఆదేశాలు జారీ చేయడం జరిగింది. పాఠశాలలో మొత్తం 33 మంది పరీక్షలు రాయగా ఆరుగురు మాత్రమే ఉత్తీర్ణతలయ్యారు. దీంతో ప్రత్యేక తరగతులు నిర్వహించాలని అధికారులు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఆదేశాలు ఇక్కడ అమలు కావడం లేదని కొందరు అంటున్నారు. దీనిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## భవిత కేంద్రాల్లో చేరికలకు ఆహ్వానం

### ప్రత్యేక అవసరాలు గల పిల్లలు సర్వే

**విశాలాంధ్ర-కురుపాం:** కురుపాం లో గల భవిత కేంద్రంలో విద్యార్థులను చేర్పించేందుకు ఎన్రోల్మెంట్ డ్రైవ్ మే 13 నుండి ప్రభుత్వ అధికారుల ఆదేశాల మేరకు సర్వే నిర్వహిస్తున్నట్లు ఐఈఆర్టీ ఎం.. గౌరీశ్వరి, ఎన్. శ్రీదేవి తెలిపారు. శుక్రవారం సర్వే సందర్భంగా మాట్లాడుతూ గ్రామ సచివాలయ స్థాయిలో అంగన్వాడి సెంటర్లు కార్యకర్తలు , సచివాలయ సిబ్బంది తో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రత్యేక అవసరాలు గల పిల్లలు ను గుర్తించి,వారి వివరాలు సేకరించి ,వారిని భవిత కేంద్రంలో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.

## ప్రాథమిక విద్యపై విద్యాశాఖ దృష్టి సారించాలి

### మండల సమావేశంలో సభ్యుల డిమాండ్

**విశాలాంధ్ర-అనంతగిరి:** అనంతగిరి: కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం అవుతుండగా ఈ ఏడాది నుంచి అయినా ప్రాథమిక విద్యనుంచే విద్యాశాఖ ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మండల సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం చేశారు. శుక్రవారం నాడు మండల పరిషత్ అధ్యక్షురాలు శెట్టి నీలవేణి అధ్యక్షతన అనంతగిరి మండల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం కు అరకులోయ శాసనసభ్యులు రెగం మత్స్యలింగం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఇటీవల యుద్ధంలో అమరులైన జవానులకు సభ నివాళులు అర్పిస్తూ ప్రారంభించారు. అనంతగిరి మండల జిల్లా పరిషత్ సభ్యులు గంగరాజు, ఎంపీటీసీలు, సర్పంచులు, ప్రభుత్వ అధికారులు, కార్యదర్శులు పాల్గొనీ మండల సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా మండలంలో విద్యా వ్యవస్థ చాలా దారుణంగా ఉందని ముఖ్యంగా ప్రాథమిక విద్య దశలో విద్యార్థులు పరిస్థితి దారుణంగా ఉందనీ అందుకు విద్యాశాఖ ప్రత్యేక దృష్టి పెట్టి ప్రాథమిక విద్య నుంచి విద్యార్థుల విద్యాబుద్ధులు నిర్వహించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ ఏడాది పదవ తరగతి పరీక్షలు ఫలితాలు బట్టి మండలంలో విద్య వ్యవస్థ ఎంత దారుణంగా ఉందో ఉన్న అధికారులు గుర్తించాలని మండల జిల్లా పరిషత్ సభ్యుడు గంగరాజు తెలిపారు. ప్రాథమిక స్థాయిలో కనీసం నేర్పించక పోవడం వల్ల విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి ఆవేదన వ్యక్తం చేశారు. అలా అని అన్ని ప్రైమరీ పాఠశాలలు ఒకేలా లేవని కొన్ని మరీ దారుణంగా ఉన్నాయని తెలిపారు. దీనికి మండల విద్యాశాఖ అధికారి బాలాజీ స్పందిస్తూ మండలంలో విద్యా వ్యవస్థ బాగుపడాలంటే ముఖ్యంగా గ్రామస్తులు, ప్రజా ప్రతినిధుల సహకారం ఎంతో అవసరం అని వారు సహకరిస్తే విద్యా వ్యవస్థ ని మార్పు తీసుకురావచ్చు అని తెలిపారు. అనంతరం అరకులోయ శాసనసభ్యులు రేగం మత్యలింగం మాట్లాడుతూ మండలంలో గిరిజనేతర ప్రాంతంలో ప్రభుత్వ భూములు కబ్జా కు గురై రియల్ ఎస్టేట్ వ్యాపారం సాగుతుందని ఇందులో రెవెన్యూ అధికారుల పాత్ర ఉన్నట్లు అర్థమవుతుందని తెలిపారు. ఈమధ్య జరిగిన సంఘటన దీనికి ప్రత్యేక ఉదాహరణగా చెప్పవచ్చు ఇప్పటికైనా గిరిజనేతర ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించి ఎక్కడికక్కడే బోర్డులు పెట్టి స్వాధీనపరుచుకోవాలని సూచించారు. ఈ విషయంపై అల్లూరి జిల్లా కలెక్టర్ తో చర్చిస్తున్నానని తెలిపారు. పర్యాటకశాఖ ఆధీనంలో ఉన్న పర్యాటక కేంద్రాల వద్ద స్థానికులకు ఎటువంటి రుసుము తీసుకోవద్దని తెలిపారు. అదేవిధంగా మండలంలో సచివాలయల ల్లో పనిచేస్తున్న సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహించట్లేదని ఏ సచివాలయంలో తనఖీ నిర్వహించిన రికార్డులు సక్రమంగా ఉండటలేదని ఉద్యోగులు కూడా కనిపించడం లేదని వారి తీరు మార్చుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. అదేవిధంగా మండలంలో ప్రస్తుతం జ్వరాలు సీజన్ ప్రారంభం కావడం వల్ల గ్రామాల్లో స్ప్రేయింగ్ ముమ్మరం చేసి ఫాగ్ యంత్రాలు ఉపయోగించి దోమలను తరిమే ఏర్పాట్లు చేయాలని సభ్యులు కోరారు. త్వరలో అన్నదాత సుఖీభవ ప్రారంభం కానున్న నేపథ్యంలో మండలంలో అనేక మందికి అర్హత లిస్టులో పేర్లు లేకపోవడం మండల వ్యవసాయ అధికారి దృష్టికి తీసుకువచ్చారు. ఏవో ఉమా మాట్లాడుతూ ఎవరు కూడా ఆందోళన చెందొద్దని పట్టా పాస్ పుస్తకం ఆధార్ కార్డు బ్యాంకు బుక్ రేషన్ కార్డు వంటివి తీసుకువస్తే నమోదు చేస్తామని తెలిపారు. మండలంలో 16500 మంది ఉపాధి హామీ పని కి వెళ్తున్నారని సభాముఖంగా తెలిపారు. ఈ నెల నుంచి ప్రతి ఒక్కరికి పేమెంట్లు పడతాయని ఒకవేళ పడకపోతే కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు. అలాగే మండలంలో ఎస్ఎంఐ పనితీరు బాగోలేదని ఎక్కడ ఏమి మంజూరైన ఆయా ప్రజా ప్రతినిధులకు తెలియపరచట్లేదుని సభాముఖంగా సభ్యులు ప్రశ్నించారు. మండలంలో నూతనంగా జాయిన్ అయినా కార్యదర్శులు ప్రతి ఒక్కరూ పరిచయం చేసుకున్నారు. ఈ సమావేశం కు మండల శాఖ అధికారులతో పాటు మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ మదీనా ఎంపిటిసి సభ్యులు అశోక్, జయశ్రీ తదితరులు, సర్పంచులు మోస్య, రూతు, తదితరులు, పాల్గొన్నారు.

విశాలాంధ్ర
అల్లూరి సీతారామరాజు
పార్వతీపురం మన్యం
పేజి : 4
శుక్రవారం 16, మే 2025

# అక్రమాలపై నిలదీత...

## గాడి తప్పిన పారిశుధ్య విభాగం...

## ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చిన పాలకవర్గ సభ్యులు...

**విశాలాంధ్ర-పాలకొండ** : నగర పంచాయతీ పాలకవర్గ సమావేశం శుక్రవారం జరిగింది ఈ సమావేశం కొత్తగా చైర్ పర్సన్ పదవి చేపట్టిన ఆకుల మల్లేశ్వరి అధ్యక్షతన జరిగిన సమావేశం కమిషనర్ రత్నరాజు పర్యవేక్షణలో నిర్వహించారు,ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక శాసనసభ్యుడు నిమ్మక జయకృష్ణ ముందు సభ్యులు సమస్యలను ప్రస్తావించారు ముందుగా 17వ వార్డు కౌన్సిలర్ దుప్పాడ పాపినాయుడు మాట్లాడుతూ సమావేశానికి ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ కు ఎందుకు ఆహ్వానం పంపలేదు అని ప్రశ్నించారు దీనిపైన సరైన సమాధానం కావాలని పట్టుబట్టారుఅందుకు బదులిచ్చిన కమిషనర్ నేను కొత్తగా విధులలో చేరాను ఈ అంశంపై ఇక్కడ పనిచేస్తున్న మేనేజర్ జయరాంకు అడుగుగా పిలవవలసిన అవసరం ఏమీ లేదని అనడంతో ఆహ్వానం ఇవ్వలేదని బదులిచ్చారు ఐదవ వార్డు కౌన్సిలర్ వెలమల మన్మధరావు కల్పించుకొని మాట్లాడుతూ గతంలో జరిగిన అన్ని సమావేశాలకు ఎమ్మెల్సీని ఆహ్వానించే వారిని నియోజకవర్గంలో ఏకైక మునిసిపాలిటీ ఒక్క పాలకొండ ఏ అని ఈ మున్సిపాలిటీ కి ప్రత్యేక ఆహ్వానితులుగా ఆహ్వానించవలసిన బాధ్యత నగర పంచాయతీ అధికారులకు ఉన్నదని స్పష్టం చేశారు,ఈ అంశంపై ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ కలగజేసుకొని పురపాలక చట్టంలో ఏ విధంగా ఉంటే ఆ విధంగా నడుచుకోవాలని సూచించారు,అనంతరము నగర పంచాయతీలో పారిశుధ్య విభాగం పై జరిగిన చర్చ వాడి వేడిగా సాగింది పారిశుధ్య విభాగంలో కార్మికులుగా ఉద్యోగాల్లో చేరుతూ వాస్తవంగా ఇతర విధులు నిర్వహిస్తున్నారు అంటూ పలువురు సభ్యులు సభ సమావేశం దృష్టికి తీసుకురావడంతో గందరగోళంగా మారింది నగర పంచాయతీలో ఎక్కువమంది కార్మికులు కార్యాలయంలో కొంతమంది ఉద్యోగులు వద్ద కొంతమంది పనిచేస్తున్నారని నగర పంచాయతీ అధికారులు తెలిపారు దీనిపై ఎమ్మెల్యే జోక్యం చేసుకొని వాస్తవంగా పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులంతా వారి విభాగంలోనే పనిచేయాలని కమిషనర్ రత్నరాజుకు ఆదేశించారు ఈ విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని ఆయనకు సూచించారు నగర పంచాయతీ పాలకవర్గ సమావేశాలకు కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులంతా హాజరుకావాలని సూచించారు అప్పుడే సభ్యులు లేవనెత్తినటువంటి ప్రశ్నలకు సమాధానాలు లభిస్తాయి అని సూచించారు,ఇటీవల ఔట్సోర్సింగ్ లో ఓ ఉద్యోగిని చేర్పించేందుకు నిబంధనలకు విరుద్ధంగా చర్యలు తీసుకున్నారని సభ్యులు వెలమల మన్మధరావు దుప్పాడ పాపి నాయుడు కడగల వెంకటరమణ కోడం విజయ్ కుమార్ భానూరు కాంతారావు నీలాపు శ్రీనివాసరావు సమస్యను లేవనెత్తారు కౌన్సిల్,ఆమోదం పొందకుండా నోటిఫికేషన్ ఇవ్వకుండా,ఏ విధంగా ఫైల్ తయారు చేశారని సభ్యులు నిలదీశారు గతంలోనే దీనికి సంబంధించి సభ్యులు ఆమోదం పొందిందని అధికారులు చెప్పడంతో సభ్యులు ఒక్కసారిగా విరుచుకుపడ్డారు సమావేశంలో ఎప్పుడూ తమ దృష్టికి ఈ ఉద్యోగం విషయం కౌన్సిల్ సభ్యుల దృష్టికి రాలేదని తమకు తెలియకుండా ఆమోదం ఎలా జరిగిందని పట్టు పట్టారు దీనిపై కొద్దిసేపు తర్జనభజన జరిగింది స్పష్టమైన సమాధానం చెప్పలేక అధికారులు నీళ్లు నమిలేరు,ఈ ఉద్యోగ విషయం టేబుల్ ఎజెండా గా గతంలో పెట్టారని కమిషనర్ చెప్పడంతో సభ్యులు అడ్డు తగిలారు టేబుల్ ఎజెండాలో ఈ అంశం పెట్టినట్లు ఎప్పుడూ తమ దృష్టికి రాలేదని దీని వెనుక ఏదో తెర వెనుక కుట్ర జరిగినట్టు తెలుస్తుందని సభ్యులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు,నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న ఈ ప్రక్రియను నిలుపుదల చేయాలని సభ్యులు కోరారు ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న సూరిబాబు అనే ఉద్యోగిని పారిశుధ్య విభాగంలోకి ఎలామారుస్తారని సభ్యుడు వెలమల మన్మధరావు నిలదీశారు కార్యాలయంలో ఎన్నో ఏళ్లుగా నీటి సరఫరా విభాగంలో పనిచేస్తున్నటువంటి కార్మికులు ఎంతోమంది ఉన్నారని జూనియర్ అయినా సూరిబాబును నిబంధనలకు విరుద్ధంగా జీతం ఎక్కువ వస్తుంది అనే కారణంతో ఒక విభాగం నుంచి ఇంకొక విభాగానికి ఎలా మారుస్తారని ప్రశ్నించారు,చెయ్యాలి అనుకుంటే సీనియార్టీ ప్రాతిపదికన అందరిని విభాగాలు మార్చాలని కమిషనర్ కు సూచించారు పట్టణములో వీధి దీపాల నిర్వహణ అస్తవ్యస్తంగా ఉందని ఎక్కడ చూసినా వీధి దీపాలు వెలగడం లేదని సభ్యులు నిలదీశారు,నగర పంచాయతీ జనరల్ ఫండ్ నిధులను సమాంతరంగా అభివృద్ధి పనులకు కేటాయించాలని కొన్ని వార్డులకే పరిమితం చేయడం సరికాదు అంటూ కడగల వెంకటరమణ తో పాటుఅత్యధిక కౌన్సిలర్లు సమావేశంలో ప్రస్తావించడంతో ఎజెండా నుంచి సాధారణ నిధులలో పెట్టినటువంటి అంశాలను తొలగించారు, వడమ కళ్యాణి కోనేరు గట్టుపై శివాలయం నిర్మాణం పై అనుమతి కోరడంతో సభ్యులంతా ఆమోదం తెలిపారు,పాలకవర్గంలో చర్చించిన తీర్మానాలను వెంటనే ఎజెండా పుస్తకములో పొందుపరచాలని తిరస్కరించినవి వ్రాయకూడదని కౌన్సిలర్లు అధికారులను సూచించారు గత సమావేశంలో తీర్మానం చేసినటువంటి అంశాలను వెల్లడించాలని కోరారు, పాలకొండలో జరుగుతున్న అభివృద్ధి పనులలో సింగల్ టెండర్ వస్తే వాటిని ఆమోదించవద్దని మళ్లీ టెండర్లు పిలవాలని ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ అధికారులకు సూచించారు,ఈ సమావేశంలో వైస్ చైర్ పర్సన్ పల్లా ప్రతాపరావు, గంట సంతోష్ కుమార్, తుమ్మగుంట శంకరరావు, తూముల లక్ష్మణరావు,పల్లా భానుబాబు,కడ్రోతు లక్ష్మి,గంగు నాయుడు,రాంబాబు,వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై పశువులు -ప్రయాణికుల భయాందోళనలు

## రాత్రి సమయాల్లో అనేకచోట్ల ప్రమాదాలు, పలువురికి గాయాలు

**విశాలాంధ్ర-కొయ్యూరు:** పశువులు జాతీయ రహదారిపై విచ్చలవిడిగా సంచరించడంతో ప్రయాణికులు తీవ్ర ఆందోళనలు వ్యక్తంచేస్తున్నారు. మండలంలో కాకరపాడు నుండి కాట్రగడ్డ వరకు ఉన్న జాతి రహదారిపై రాత్రి పగలు అనే తేడా లేకుండా పదుల సంఖ్యలో పశువులు మంద సేద తీరుతున్నాయి. ఆ రహదారి గుండా ప్రయాణించే వాహనదారులు పశువుల కారణంగా అనేక ప్రమాదాలు జరిగి గాయాల పాలైన సంఘటనలు కోకొల్లలుగా జరుగుతూనే ఉన్నాయి. గత ఆరు నెలల క్రితం గొలుగొండ మండలం శివాలయం సమీపంలో జాతీయ రహదారిపై ఆవులు బైక్ ఢీకొట్టడంతో అక్కడికక్కడే ఆవు మృతి చెంది వాహనదారులకు తీవ్ర గాయాలైన సంఘటన చోటుచేసుకుంది. ఇలా ఎప్పుడు పడితే అప్పుడు ఎక్కడ పడితే అక్కడ పశువుల కారణంగా ప్రమాదాలు సంభవిస్తూనే ఉన్నాయి. గిరిజన ప్రాంతంలో వరి కోతలు కోసిన అనంతరం పశువులను వదిలివేయడం శతాబ్దాలుగా వస్తుంది. మళ్లీ వాటిని వరి నారుమడులు వేసినప్పటి నుండి పశువులను రైతులు తమ వ్యవసాయ క్షేత్రాల్లో ఉంచుతారు. మిగిలిన సమయాల్లో పశువులను విచ్చలవిడిగా రైతులు వదిలేయడంతో ఈ ప్రమాదాలకు ప్రధాన కారణమని పలువురు వాహనదారులు వాపోతున్నారు.

జిల్లా కేంద్రమైన పాడేరులో పశువుల కారణంగా అనేక ప్రమాదాల సంభవిస్తున్నాయని పశువులను కట్టడ చేయకపోతే వాటి యజమానులపై చర్యలు తీసుకుంటామని గతంలో అధికారులు ప్రకటించారు. అదే రీతిలో ఈ ప్రాంతంలో కూడా పశువుల మందులను వాటి యజమానులు కట్టడి చేయాలని లేకుంటే మండల స్థాయి అధికారులకు కానీ పంచాయతీ పాలకవర్గానికి ఆదేశాలు జారీ చేసి జాతీయ రహదారులపై పశువులు నియంత్రణ చేసే విధంగా ఉన్నతాధికారులు ఆదేశాలు ఇవ్వాలని ఈ ప్రాంత ప్రజలతో పాటు ప్రయాణికులు కోరు తున్నారు. జాతీయ రహదారి నిర్మాణం కావడంతో నిత్యం వాహనాలు రాకపోకలు సంఖ్య అమాంతం పెరిగింది. దీంతో పశువుల కారణంగా మరిన్ని ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉన్నాయని పలువురు అంటున్నారు ఇప్పటికైనా అధికారులు వాటి నియంత్రణకు చర్యలు చేపట్టి ప్రమాదాల బారి నుండి ప్రయాణికులను రక్షించాలని కోరుతున్నారు.

# ఆర్ అండ్ బి అధికారులు నిర్లక్ష్యం... కురుపాం కి శాపం..

**విశాలాంధ్ర-కురుపాం:** గత నాలుగున్నర ఏళ్లుగా కొనసా...గు తున్న తోటపల్లి-గుణుపూరు ప్రధాన రహదారి లో తోటపల్లి-కురుపాం 14కిలోమీటర్ల రహదారి విస్తరణ పనులు లో కురుపాం లో నిర్వహిస్తున్న నిర్మాణ పనులు ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులు నిర్లక్ష్యం కురుపాం ప్రజలకు శాపంగా మారనున్నాయని తక్షణమే ప్రజలకు ఇబ్బందులు లేని విధంగా నిర్మాణాలు పూర్తి చేయాలని కోరుతున్నారు. గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం 14 కిలోమీటర్ల బి టి రహదారి విస్తరణ పనులు చేపట్టేందుకు సుమారు 33కోట్ల అరవై లక్షల రూపాయల తో అంచనాలు వేసి నిధులు మంజూరు చేసింది. వివిధ కారణాలతో నిర్మాణ పనులు నత్తనడకన ఐదేళ్ల కాలంగా సాగుతూనే ఉన్నాయి .ఇటీవల కురుపాం లో సిసి రోడ్డు , కాలువ లు, ధూళికేశ్వర ఆలయం ముందు కల్వర్టు నిర్మాణం ఎలాంటి ఇంజనీరింగ్, సాంకేతిక నిపుణులు పర్యవేక్షణ లేకుండా. ప్రధాన రహదారి కంటే ఎత్తున కాలువ ల నిర్మాణం వలన ఎత్తున ఉండే ప్రాంతాల్లో వర్షాలు కురిసే సమయంలో మెయిన్ రోడ్డు నీరు చేరుకుని ఇబ్బందులు ఎదురవ్వడం తప్పదని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా గతంలో సరైన కాలువ లేకపోవడంతో మెయిన్ రోడ్డు వర్షపునీరు ఆనుకుని ఉన్న పైనలవీధి లోని ఇళ్ళు లోనికి వెళ్లి ప్రజలు రోగాలు భారిన పడేవారు .ఇప్పుడు కూడా కాలువ నిర్మాణం చేయడం లో ఒకరు అడ్డుకున్నారని నిలిపివేశారు. ఫలితంగా దిగువ ప్రాంతంలో ఉన్న పైనల వీధిలో మరింత వర్షపు మురుగు నీరు చేరే ప్రమాదం ఉంది. ధూళికేశ్వర ఆలయంలోకి కురుపాం మెయిన్ రోడ్డు మురుగు నీరు గత చాలా కాలం గా వెళ్లి రహదారి పై వెళ్లిన వాహనదారులు, భక్తులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఇప్పుడు జరుగుతున్న కల్వర్టు నిర్మాణంతో సమస్య పరిష్కారానికి అవకాశం లభించిందని ఆనందం వ్యక్తం చేసేందుకు వీలు లేకుండా పూర్తిగా సాంకేతిక పర్యవేక్షణ ,ఇంజనీరింగ్ అధికారులు లేకుండా పనులు ఇష్టారాజ్యంగా ,సాంకేతిక నిబంధనలు కు విరుద్ధంగా ఇరువైపులా సిసి కాలువ ల కంటే లోతుగా పాత రోడ్డు కు సమాంతరంగా కల్వర్టు నిర్మాణం పూర్తి చేశారు. దీని వల్ల ఓ వైపు నుంచి వచ్చిన మురుగు నీరు మరోవైపు వెళ్ళే అవకాశం లేకుండా పోయింది.. సమస్య మరింత జఠిలం అయ్యిందని దీనికి పూర్తిగా ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులు నిర్లక్ష్యమేననీ ప్రజలు మండి పడుతున్నారు.

### ఆర్ అండ్ బి ఎఈఈ వివరణ:

కురుపాం సబ్ డివిజన్ పరిధిలోని మూడు మండలాలకు ఇన్ఛార్జి భాధ్యతను చూస్తున్నా కారణంగా పని వత్తిడి తీవ్రంగా ఉందని ఎఈఈ సుశీల తెలిపారు.. కొత్త సిసి కాలవల లోనికి వర్షం నీరు వెళ్లేందుకు అవసరమైన చోట రంధ్రాలు ఏర్పాటు జరుగుతుందని తెలిపారు. పైనల వీధి ముందు కాలువ నిర్మణానికి కె.శివగోవింద అనే వ్యక్తి అడ్డంకి తీరిన తర్వాత కాలువ నిర్మాణం జరుగుతుందని అప్పటి వరకు వర్షపు మురుగు నీరు బరించిల్సిందేనని శెలవిచ్చారు. ధూళికేశ్వర ఆలయం ముందు కల్వర్టు సాంకేతిక లోపం పై స్పందించలేదు. అలాగే గత ప్రభుత్వం 14కిలోమీటర్ల రహదారి విస్తరణ కు మంజూరు చేసిన 33కోట్ల 60లక్షల రూపాయల ను 2025-26 ఆర్థిక సంవత్సరంలో 27కోట్లు రూపాయలు కు తగ్గించి నట్లు తెలిపారు. ఎత్తు ప్రాంతాల్లో నీరు మెయిన్ రోడ్డు కాలువ చేరేందుకు పరిశీలించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామని తెలిపారు.

# వ్యవసాయ సహాయ సంచాలకురాలు జాహ్నవికి పతి వియోగం

## సతీష్ మరణంతో లంబసింగి చౌడుపల్లి గ్రామాలలో విషాదఛాయలు

**విశాలాంధ్ర-చింతపల్లి** : అల్లూరి జిల్లా చింతపల్లి వ్యవసాయ సహాయ సంచాలకురాలు కంతా జాహ్నవి కి పతి వినియోగం కలిగింది. ఆమె భర్త కొత్తకోట ఎస్ బి ఐ లో అసిస్టెంట్ మేనేజర్ గా విధులు నిర్వర్తిస్తున్న వాలంగి సతీష్(49) నర్సీపట్నంలో శుక్రవారం ఉదయం హఠాన్మరణం చెందారు. లంబసింగి గ్రామానికి చెందిన వాలంగి అప్పల నరసయ్య (నాద్), పుష్పలత ల పెద్ద కుమారుడైన సతీష్ చౌడుపల్లికి చెందిన కంటా వెంకటరమణ, జ్యోతి ల కుమార్తె అయిన జాహ్నవి భర్త. ప్రాథమికంగా అందిన సమాచారం ప్రకారం విధులలో భాగంగా జాహ్నవి ఉదయాన్నే పాడేరు వెళ్లగా, నర్సీపట్నంలోని ఇంటిలో ఉన్న సతీష్ హఠాన్ మరణం చెందినట్లు తెలిసింది. విషయం తెలుసుకున్న ఆమె హుటాహుటిన నర్సీపట్నం చేరుకున్నారు. సతీష్ మరణంతో ఆయన స్వగ్రామమైన లంబసింగి, అత్తగారి గ్రామమైన చౌడుపల్లి లలో విషాద ఛాయలు అలముకున్నాయి. స్వగ్రామమైన లంబసింగిలో శనివారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు

మృతుడు సతీష్ (ఫైల్ఫోటో)

# మంత్రి గుమ్మడి సంధ్యారాణి కి మూలవలస గ్రామంలో ఘన స్వాగతం పలికారు

విశాలాంధ్ర-మక్కువ మే 16 రాష్ట్ర స్త్రీ శిశు సంక్షమ శాఖ, గిరిజన సంక్షమ శాఖమంత్రిమంత్రి గుమ్మడి సంధ్యారాణి మక్కువ మండలంలోని వనసభద్ర పంచాయతీ మూలవలస గ్రామంలో శుక్రవారం ఘన స్వాగతం లభించింది. మూలవలస గ్రామ దేవత పండగ సందర్భంగా .గ్రామస్తుల ఆహ్వానం మేరకు ఆమె శుక్రవారం వారం గ్రామాన్ని సందర్శించి గ్రామ దేవత గంగమ్మత ల్లికి ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా మూలవలస గ్రామప్రజలు మేల తాలలతో, ద్వింసా నృత్యం తో మహిళలు పెద్దఎత్తున పాల్గొని మంత్రి జేజేలు పలికారు. మండల పార్టీ అధ్యక్షులు గుల్ల వేణుగోపాలనయుడు ఆధ్వర్యంలో మండలంలోని పంచాయితీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు మండలంలోని మూలవలసలో జరిగిన కార్యక్రమంలో వనసభద్ర పంచాయతికి చెందిన 6గ్రామాలకు చెందిన వైసీపీ కార్యకర్తలు శుక్రవారం వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. రాష్ట్ర గిరిజన సంక్షమ శాఖా మంత్రి గుమ్మిడి సంధ్యారాణి టీడీపీలో చేరినవారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. చెక్కవలస గ్రామం నుండి కొండతామర నూకయ్య,అతనిఅనుచరులు,చిమిడివలసనుండి కొండతామర అప్పన్న అనుచరులు, గుంటభద్ర నుండి కర్రా రామారావు, కొండతామర మంగుడు అనుచరులు, ఆలగురువు నుండి శీదరపు రామారావు, సీదరపు నూకయ్య అతని అనుచరులు, చెలక మెండంగి నుండి కొండతామర ఉత్తర, మెండంగి నుండి కొండతామర శివాజి, దుగ్గేరు నుండి గబ్బేటి భాస్కరరావు తదితర వైసీపీ కార్యకర్తలు వైసీపీ నుండి టీడీపి లో చేరిన వారిలో వున్నారు.

# జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా ర్యాలీ

**విశాలాంధ్ర-వీరఘట్టం** : మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో జాతీయ డెంగ్యూ దినోత్సవం ర్యాలీ నిర్వహించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు చెప్పారు, ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్స్ మరియు ప్రజలు పాల్గొన్నారు.

# కిషోర బాలికలకు వివిధ అంశాల పై అవగాహన

**విశాలాంధ్ర-మక్కువ:** స్థానిక సచివాలయం1 మరియు 2 పరిధిలో వేసవి సెలవులలో కిషోరబాలికలకు వివిధ అంశాలు పైన అవగాహన కార్యక్రమంలో భాగంగా సిడిపిఓ బి అనంతలక్ష్మి పాల్గొన్నారు శుక్రవారం కౌమార దశలో బాలికలకు రక్తహీనత ,బాలల హక్కులు మరియు రక్షణ ,మరియు ఫోక్సో చట్టం గురించి అవగాహన సదస్సు మరియు బాల్యవివాహాల -అనర్థాలు గురించి అవగాహనకల్పించడంజరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్స్ లీలావతి, మరియు రాజేశ్వరి ,పంచాయతీ కార్యదర్శి కంది సురేష్ మహిళా పోలీస్ సచివాలయం వన్ మరియు టు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు

# డెంగ్యూ పై అవగాహనా ర్యాలీ

**విశాలాంధ్ర- కురుపాం:** జాతీయ డెంగ్యూ వ్యాధి దినోత్సవం సందర్భంగా రావాడ రాంబద్రపురం పిహెచ్సి వైద్య అధికారి డాక్టర్ శంకరరావు ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రమైన కురుపాంలో డెంగ్యూ వ్యాధి నివారణ కు తీసుకోవలసిన జాగ్రత్తలు గూర్చి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు ఇల్లు పరిసర ప్రాంతాలు చుట్టు నీరు నిల్వ ఉండి గుంతల్లో దోమలు చేరకుండా చూసుకోవాలని అటువంటి నీటి కుంటలు ఉంటే వెంటనే తొలగించాలని నీరు నిల్వ ఉంచే తొట్టెల్లో తప్పనిసరిగా మూతలు పెట్టాలని అటువంటప్పుడే డెంగ్యూ దోమ అక్కడ ఉత్పత్తి అవకుండా ప్రజలు డెంగు వ్యాధి బారిన పడకుండా ఉంటారని కావున తగు జాగ్రత్తలు తప్పక పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు మహిళా మృతి...

**విశాలాంధ్ర-పాలకొండ/వీరఘట్టం:** పాలకొండ పట్టణానికి చెందిన ఎస్ ఎస్ ఎన్ కాలనీకి చెందిన జోగ లక్ష్మి(40)శుక్రవారం సాయంత్రం పాలకొండలో పిడుగులతో కూడిన భారీ వర్షం పడింది వర్షంకురిసిన సమయంలో ఇంటి నిర్మాణ సామాగ్రి భద్రపరిచేందుకు మేడ పైకి వెళ్లారు ఒక్కసారిగా పిడుగు పాటుకు గురై ఆమె సంఘటన స్థలంలోనే మృతి చెందారు.కుటుంబ సభ్యులు అధికారులకు ఫిర్యాదు చేశారు.

# డెంగ్యూ పై అవగాహన కార్యక్రమం

**విశాలాంధ్ర-అడ్డతీగల:** కౌన్సిలర్ నారే వాసు ఆధ్వర్యంలో స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు డెంగ్యూ పై అవగాహన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో జనరల్ మెడిసిన్ డాక్టర్ అనిల్ మాట్లాడుతూ డెంగ్యూ జ్వరం అనేది డెంగ్యూ దోమలు కుట్టడం వలన వస్తుందని దీని వ్యాప్తి లక్షణాలు సాధారణ సంక్రమణ జరిగిన తర్వాత ప్రారంభం అవుతుందని అన్నారు. డాక్టర్ సతీష్ మాట్లాడుతూజ్వరం తలనొప్పి వాంతులు కండరాలు కీళ్ల నొప్పులు చర్మం మీద దద్దుర్లు డెంగ్యూ జ్వరం యొక్క లక్షణాలని ఈ వ్యాధి నుండి కోరుకోవాలంటే సరైన సమయంలో ఆస్పత్రిలో చికిత్స చేయించుకుంటే రెండు నుంచి ఏడు రోజులు సమయం పడుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమం లొ చుట్టూ పరిసరాలు, పారిశుద్యం, మరియు మురికి నీళ్ల,నిల్వనీరు లేకుండా చూసు కోవాలి అని కౌన్సిలర్ వాసు అన్నారు. ఈ కార్యక్రమం లొ హాస్పిటల్ డాక్టర్స్ ప్రసన్న దేవి, అనూష, రచన మరియు ల్యాబ్ కళ్యాణ్,విజయ, ఊహ, శాంతి, రామకృష్ణ,సునీత శానిటేషన్ వారు పాల్గొన్నారు.

# గ్లైఫోసేటు , గడ్డిపికల పత్తి పై నిషేధం



**విశాలాంధ్ర-పాచిపెంట:** గ్లైఫోసేటు కలుపు మందు విక్రయం మరియు వినియోగంపై ఆంక్షలు ఉన్నాయని అమ్మిన వారిపై మరియు వినియోగించిన వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు తెలిపారు. పీ కొనవలస మరియు పెద్ద చీపురు వలస శ్యామల గౌరీపురం చెరుకుపల్లి గ్రామాలలో భూసారం పెంపులో నవధాన్యాల సాగు ఆవశ్యకతపై ఇంటింటి ప్రచారం మరియు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు సాధ్యమైనంత వరకు కలుపు మందులకు దూరంగా ఉండాలని ముఖ్యంగా గ్లైఫోసిట్ అనే కలుపమందు మన రాష్ట్రంలో సాధారణ వినియోగం మరియు విక్రయం నిషేధించబడ్డాయని దయచేసి ఎవరు కొనవద్దని అమ్మ వద్దని వినియోగించవద్దని దీనివలన అనేక అనర్థాలు ఉన్నాయని జీవ వైవిధ్యం పూర్తిగా నశించిపోతుందని తెలిపారు. అంతేకాకుండా హెచ్ టి కాటన్ గా పిలవబడే గడ్డిపికల పత్తి లేదా గ్లైసిల్ పత్తి పూర్తిగా నిషేధించబడిందని కాబట్టి రైతులు దీనిని వినియోగించరాదని ఇది పర్యావరణానికి ఎంతో ప్రమాదకరమని తెలిపారు. అనంతరం నవధాన్యాలు వేద్దాం భూసారం పెంచుదాం అనే నినాదంతో భూసారం పెంపుదలలో నవధాన్యాల పాత్రను తెలుపుతూ ఇంటింటి ప్రచారం మరియు ర్యాలీని నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు వినోద్ మరియు నాగమణి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది విజయ్ మరియు కుమార్ పాల్గొన్నారు.